సమస్యలపై సమరంగా

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా


సంపుటి : 5 సంచిక : 200 బుధవారం 01- 05 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 9 ■ వెల : 5.00


పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్









# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem STRUGGLE FOR JUSTICE TV

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి : 5 సంచిక : 200 బుధవారం 01 - 05 - 2024 ఎడిటర్ : బరిగెల శివ ■ పేజీలు : 9 ■ వెల : 5.00

పబ్లిషర్స్ : తెలంగాణ హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ విజయవాడ, ఢీల్లీ, కర్ణాటక, బెంగళూర్, తమిళనాడు చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


## నాకే ఇంకా రైతుబంధు రాలేదు..

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నదాతల జీవితంలో అంధకారం నెలకొన్న సంగతి తెలిసిందే. సాగుకు సరిపడా నీరు, కరెంట్ ఇవ్వకపోవడంతో పంటలు ఎండిపో యాయి. ఏదో అక్కడక్కడ పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే దిక్కు కూడా లేదు. ఇదంతా పక్కన పెడితే పంట పెట్టుబడి సాయం కింద ఇచ్చే రైతుబంధు ఊసే లేదు. రైతుబంధు అడిగితే చెప్పులతో కొడుతామని రైతులను బెదిరించారు కాంగ్రెస్ నాయకులు. అటు రైతుబంధు ఇవ్వక, ఇటు సాగునీరు, కరెంట్ ఇవ్వక రైతులను నట్టేట ముంచింది కాంగ్రెస్ ప్రభుత్వం.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రైతుబంధు తనకే ఇంకా రాలేదు అని ఓ సమావేశంలో మాట్లాడారు. తన పక్కనే ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వైపు చూస్తూ.. నాకే ఇంకా రైతు బంధు రాలేదు.. ఎందయ్యా అని భట్టి విక్రమార్కను అడిగితే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చాక ఇస్తా అన్నాడు అని తుమ్మల నాగేశ్వర్ రావు పేర్కొన్నారు. తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ స్పందించారు. రైతుబంధు ఇవ్వకుండా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ద్రోహం చేసిందని, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలతో స్పష్టమవుతోందని కేసీఆర్ ట్వీట్ చేశారు.

## సత్తా చాటిన బీసీ గురుకుల విద్యార్థులు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల సంస్థ విద్యార్థులు ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలను సాధించి రికార్డు సృష్టింటారు. బీసీ గురుకుల విద్యార్థులు 98.25 శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్ర సగటు కంటే 6.94 ఎక్కువ ఉత్తీర్ణత శాతం నమోదు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 261 పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాయగా 153 పాఠశాలలు వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా 391 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ ఏడాది 17,845 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్ష రాయగా వారిలో 17,533 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో 8,853 మంది బాలికలు, 8,680 మంది బాలురు ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను, బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు అభినందించారు.




# రాజ్యాంగ రక్షణలో.. రాజీలేని పోరాటం

- రాజ్యాంగమే రాజ్యమేలుతుంది.
- రాజ్యాంగ విలువలు శాశ్వతంగా నిలుస్తున్నాయి.
- ఢిల్లీ నుంచి గల్లీ దాకా అందరినోట రాజ్యాంగం రక్షణమాట.
- గొంతులో ప్రాణమున్నంతవరకు రాజ్యాంగాన్ని రక్షిస్తా! ప్రధాని మోదీ.
- జై భీమ్ సంస్థ పోరాటాలతో దిగొచ్చిన ప్రధాని మోదీ.
- అంబేద్కర్ ఆశయసాధన కోసమే పార్లమెంట్ స్థానంలో పోటీ ఆర్ఎస్పి.
- కార్మికులే దేశమేళాలి రాజ్యాంగమిచ్చిన హక్కు.
- రాజ్యాంగానికి రక్షణ కవచం కాంగ్రెస్సే సీఎం రేవంత్ రెడ్డి.
- అంబేద్కర్ చిహ్నం లండన్లో మెరిపించాం కేటీఆర్.
- రాజ్యాంగం హక్కుల ఫలాలన్ని ప్రతిదేశ పౌరునివి "డీసీఎం" బట్టి విక్రమార్క.
- భారతరాజ్యాంగం రక్షణకవచంగా వెలుగొందటమే"నాశ్వాస "బరిగెల శివ.

**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

"మేడే"సందర్భంగా దేశంలోని ప్రతీ కార్మికుడు రాజ్యాంగమిచ్చిన హక్కులను స్మరిస్తూ,అనుభవిస్తూ, జెండాలు ఎగురవేస్తూ కార్మికుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకొనున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ దేశనాయకుల్లో ఒక్కసారి ఉలిక్కిపాటు నెలకొల్పబడిందని జై భీమ్ సంస్థ చైర్మన్ బరిగెల శివ అన్నారు.స్వయంగా భారతదేశ ప్రధాని తనగొంతులో ప్రాణం ఉన్నంతవరకు రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని మంగళవారం జరిగిన బహిరంగ సభలో దేశప్రజలకు స్పష్టంగా హామీయిచ్చారు.ఎస్సీ,ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను మార్చబోమని తేల్చేశారు. ముస్లింల రిజర్వేషన్ లను ఎట్టిపరిస్థితుల్లో అమల్లోనికి రానివ్వమని తెలిపారు. గడిచిన మూడు సంవత్సరాలలో రాజ్యాంగంపై వివిధ పార్టీలు విభిన్నమైన స్వరంతో రాజ్యాంగ మార్పు అవసరమని ప్రత్యక్షంగా, పరోక్షంగా దేశప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన విషయం మనందరికీ తెలిసినదే. రాజ్యాంగాన్ని భారతదేశానికి రక్షణగా నిర్మించిపెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రతిమలకు ప్రపంచవ్యాప్తంగా బ్రహ్మాండమైన గౌరవం దక్కుతున్న వేళ రాజ్యాంగ మార్పుపై కుట్రలు పనినొల్లంతా ఒక్కసారిగా వెనుకడుగువేసి రాజ్యాంగం రక్షణపై హామీలిస్తూ దేశప్రజలకు ప్రసంగాల రూపంలో తెలియజేస్తున్నారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో బిజెపి ప్రభుత్వం అవలంబించిన విధివిధానాలను సూక్ష్మంగా పరిశీలించగా దేశవ్యాప్తంగా నూతనవిద్యా విధానంతో అణగారిన వర్గాలకు ఉన్నత విద్యను దూరంచేసే కుట్రలుపన్ని కార్పొరేట్ సంస్థలకు ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు దేశవ్యాప్తంగా అనుమతులు మంజూరుచేస్తూ న్యాక్ లాంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను పైసలకు అమ్ముకునే దిగజారుడుతనానికి తెరలేపి విద్య మూలాలను విచ్ఛిన్నంచేసి సామాన్య విద్యార్థుల జీవితాలను అంధకారంలోనికి నెట్టివేసింది. రాజ్యాంగం కల్పించిన హక్కులో భాగంగా వెనుకబడిన కులాల హక్కులు,ఉద్యోగహక్కులు,విద్యా హక్కుల రిజర్వేషన్లకు కళ్లెం వేయబడుతూ రిజర్వేషన్లతొలగింపుకు దేశవ్యాప్తంగా విస్మయంకలిగించే చర్చలకు తెరలేపుతూ దేశప్రజల్లో భయభ్రాంతులను సృష్టించారు.దేశవ్యాప్తంగా సుమారు 800 రోజులు భారతదేశంలోని రైతులు రైతువ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటం చేసి రైతుల హక్కులను సుప్రీంకోర్టు చొరవతో కాపాడుకోగలిగినారు.క్రైస్తవ మిషనరీలపై ఉక్కు పాదంమోపిన కేంద్ర ప్రభుత్వం క్రైస్తవ సంఘాల అణిచివేతకు ప్రత్యక్ష కార్యాచరణ నిర్వహించి విచక్షణారహితమైన దాడులతో క్రైస్తవుల జీవితాలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. ప్రపంచం మొత్తం ఒక్కసారిగా కన్నీటి పర్యంతమైన మణిపూర్ మహిళా ఘటన భారతదేశ పరిపాలన చీకటి కోణాలను నేటికి మరిచిపోలేక పోతుంది. ఎన్నికల్లో ప్రజలపై కురిపిస్తున్న ఆచరణకు అమలులుకానీ వరాలపై దేశప్రజలు ఇప్పటికే పలుజాగ్రత్తలు వహిస్తున్నారు. రాజ్యాంగం పరిధిలో ఎన్నికలు నిర్వహించబడి దేశం గర్వించే విధంగా ప్రపంచ దేశాలకు సందేశంమివ్వాలని దేశప్రజలు కోరుకుంటున్నారు. ఒకేదేశం ఒకేపాలన కోసం పరితపిస్తున్న బిజెపి ప్రపంచ దేశాల ఎన్నికల నియమావళిని దేశంలో అనుసరించకపోవడం ఎంతపెద్ద లోటు. ప్రపంచ.. 2లో..

## ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు శుభాకాంక్షలు

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**



ఫెయిల్ అయిన విద్యార్థులు నిరాశకు గురికాకుండా మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి. రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. వెలువడిన పదవతరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభా కాంక్షలు తెలిపిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన వారు నిరాశకు గురికాకుండా తిరిగి మళ్ళీ ప్రయత్నించి విజయం సాధించాలి అని మీరు చదువే చదువు సమాజానికి సమాజ అభివృద్ధికి ఉపయోగపడేలా చదవాలని, ఉన్నతమైన చదువులు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని దేశ భవిష్యత్ ఈనాటి విద్యార్థిని విద్యార్థులపై ఆధారపడి ఉందని మీ తల్లీ తండ్రులు మీపైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మంత్రి వర్యులు సీతక్క సూచించారు.

## రాహిల్‌ను అరెస్ట్ చేయొద్దు..

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

జూబ్లీహిల్స్ రోడ్డు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు రాహిల్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రాహిల్‌ను రెండు వారాల వాటు అరెస్టు చేయకుండా ధర్మాసనం స్టే విధించింది. గతంలో రాహిల్‌కు హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సవాల్ చేస్తూ జూబ్లీహిల్స్ పోలీసులు అపీల్‌కు వెళ్లారు. ఈరోజు (మంగళవారం) పోలీసుల పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. రాహిల్ తరపు న్యాయవాది కోర్టులో కౌంటర్ దాఖలు చేశారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండు వారాల పాటు రాహిల్‌ను అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.కాగా.. రెండేళ్ల క్రితం జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందగా.. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. కారుపై స్టిక్కర్




ఆధారంగా మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు చెందినదిగా గుర్తించిన పోలీసులు.. ప్రమాద సమయంలో కారులో షకీల్ కొడుకు రాహిల్, స్నేహితులు ఆఫ్నాన్, మాజ్ ఉన్నట్లు నిర్ధారించారు. అయితే అనూహ్యంగా కారు తానే నడిపాను అంటూ ఆఫ్నాన్ అనే యువకుడు పోలీసులకు లొంగిపోయాడు. అయితే గతంలో రాహిల్‌ను తప్పించేందుకు కొందరు పోలీసులు ఉన్నతాధికారులు ప్రయత్నం చేసినట్లు కూడా సమాచారం. మరోసారి ఈ కేసును రిఓపెన్ చేసిన పోలీసులు..

బాధితుల నుంచి మళ్లీ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న రాహిల్‌ను ఏప్రిల్ 8న పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిపై నిందితుడు హైకోర్టును ఆశ్రయించగా.. రాహిల్‌ను ఈనెల 18 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో బెయిల్ రావడంతో రాహిల్ చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. అయితే రాహిల్‌కు బెయిల్ ఇవ్వడంపై పోలీసులు హైకోర్టులో అపీల్‌కు వెళ్లగా.. మరో రెండు వారాల పాటు రాహిల్‌ను అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మరోసారి ఉత్తర్వులు జారీ చేసింది.

## మోదీ ఇచ్చింది ఏం లేదు

**జయశంకర్ భూపాలపల్లి, జై భీమ్ న్యూస్**



రాముడి పేరు చెప్పి బీజేపీ ఓట్లు అడుగుతోందని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు మోదీ గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు. సీతారాముల కళ్యాణం చేసిన తర్వాత అక్షింతలు ఇస్తామని.. కానీ కల్యాణం జరగకముందే బీజేపీ నేతలు ఇక్కడ అక్షింతలు పంచారని చెప్పారు. రాముడిని బీజేపీ అవమానించిందని మండిపడ్డారు. తామంతా రాముని భక్తులమేనని స్పష్టం చేశారు. తమకంటే గొప్ప హిందువులు ఉన్నారా అని ప్రశ్నించారు. హిందువులను తాము ఓటు బ్యాంకులాగా వాడుకోమని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లాలో రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రేగొండ జనజాతర భారీ బహిరంగ సభలో బీఆర్ఎస్, బీజేపీలపై రేవంత్ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉద్యమంలో బీఆర్ఎస్ కేసీఆర్‌కు కరీంనగర్ అండగా నిలబడ్డిందని తెలిపారు. కరీంనగర్ ప్రజలను కేసీఆర్ మోసం చేశారని మండిపడ్డారు. సెమీ ఫైనల్లో కేసీఆర్‌ను ఓడించాం.. ఫైనల్లో గుజరాత్ గులా ములను ఓడిస్తామని చెప్పారు. మోదీ తెలంగాణకు ఇచ్చింది ఏం లేదని.. బండి సంజయ్ రాష్ట్రానికి తెచ్చింది ఏం లేదన్నారు. తెలంగాణను మోదీ అవమాని స్తుంటే.. బండి సైలెంట్‌గా ఉన్నారని ధ్వజమెత్తారు. గుండు, అరగుండును గెలిపిస్తే.. ఏం చేశారని ప్రశ్నించారు. నిజామాబాద్, కరీంనగర్ బీజేపీ ఎంపీలు నాటకాలు ఆడుతున్నారని సీఎం ధ్వజమెత్తారు.

# రాజ్యాంగ రక్షణలో.. రాజీలేని పోరాటం

మొదటిపేజీ తరువాయి

దేశాల్లో ఎన్నికల నియమావళి ఆయా దేశాల ప్రధాన పార్టీల మేనిఫెస్టో అంశాలను దేశ ఎన్నికల కార్యాలయం అనుమతి పొందాకే ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పిస్తూ నిజాయితీ కల రాజకీయాలకు సంకల్పసిద్ధంగా ఎన్నికలు కొనసాగుతుంటే. దానికి భిన్నంగా భారతదేశంలో మాత్రం అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల మేనిఫెస్టో అంశాలను ఎన్నికల ముందు కొద్దిరోజుల వ్యవధి కాలంలో ప్రజల ముందుకు తీసుకొచ్చి ప్రజల విశ్వాసం పొందుకునేందుకు పలురకాల ప్రలోభాలకు గురిచేయడంతో పాటు డబ్బుల పంపిణీ కొనసాగిస్తూ రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతూ ఎన్నికల ప్రక్రియలను కొనసాగిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో ప్రధాన దేశమైన భారతదేశంపై ప్రపంచవ్యాప్తంగా సమున్నతమైన దేశమనేపేరున్నప్పటికీ దేశంలోపల జరుగు తున్న పరిణామాలు ప్రపంచ దేశాలకు తెలియకుండా జాగ్రత్త పడటం దేశరాజకీయాల్లో కొత్త మార్పుగా అనిపి స్తుంది. దేశవ్యాప్తంగా జ్ఞానంవర్ధిల్లాలి అనేఏకైక సిద్ధాంతంతో జై భీమ్ సంస్థ బరిగెల శివ రూపంలో స్థాపించబడి దేశరక్షణే రాజ్యాంగ రక్షణగా భావిస్తూ ముందుకుసాగుతున్న తరణం. భారత రాజ్యాంగ రక్షణకవచమే తన శ్వాసగా భావిస్తున్న బరిగెల శివ. భారత రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు పరిచయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం అలాంటి భారత రాజ్యాంగానికి రక్షణకవచం మాత్రం ముమ్మాటికి కాంగ్రెస్సేనంటూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దేశ ప్రజలకు హామీయిస్తు న్నారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిహ్నాలను చిరస్థాయిగా నిలిచిపో యే విధంగా లండన్ విశ్వవిద్యాలయంలో రూపొందించి ప్రపంచదేశాలు గౌరవించే విధంగా అంబేద్కర్ కీర్తికి పెద్దపీట వేశామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేస్తున్నారు. భారత రాజ్యాంగం హక్కులఫలాలు ప్రతి సామాన్యపరునికి చెందాలని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అంటున్నారు. ఏదేమైనా దేశవ్యాప్తంగా రాజ్యాంగాన్ని, రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడంలో జై భీమ్ సంస్థ ముందుకొచ్చి పోరాటం చేసిన రీతిగా అన్ని పత్రికారంగా సంస్థలు రాజ్యాంగ రక్షణలో భాగంగా పాలిభాగస్తులు కావాలని బరిగెల శివ వేడుకుంటు న్నారు. భావితర భవిష్యత్తు పూర్తిగా రాజ్యాంగంపైనే ఆధారపడివుందని గుర్తుకుచేశారు.

# కార్మికుల కండ్లల్లో ఆనందాలు వెలుగాలి



- దేశంలో ప్రధాన శ్రమజీవులు కార్మికులే.
- కార్మికుల కష్టాలకు విలువలేదు.
- కార్మికుల జీవితాల్లో వెలుగులు విరజిమ్మాలి.
- కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుందాం.
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్**

కార్మికులు, శ్రామికులు ప్రగతి నిర్మాతలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) ను పురస్కరించుకొని మంత్రి కొండా సురేఖ కార్మిక లోకానికి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు, శ్రామికుల భాగస్వామ్యం లేకుండా ఏ వ్యవస్థ అభివృద్ధిచెందలేదని అన్నారు. నేడు మనం చూస్తున్న దేశ రూపురేఖలు తమ రక్తాన్ని స్వేదంగా చిందించిన కార్మికుల ఆనవాళ్ళని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఆర్థిక దోపిడీ, అసమానతలను రూపుమాపి సమసమాజాన్ని నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తున్నదని మంత్రి చెప్పారు. అనేక ప్రభుత్వరంగ సంస్థలను స్థాపించి కోట్లాదిమందికి ఉపాధిని కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కనీస వేతన చట్టం, ఉపాధి హామీ పథకాలు కార్మిక సంక్షేమం, వికాసం పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధికి మచ్చుతునకలని మంత్రి పేర్కొన్నారు. కార్మిక, కర్షక వర్గాల సంక్షేమమే లక్ష్యంగా గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక బోర్డు,శ్రామిక్ న్యాయ్ (శ్రామికులకు న్యాయం), కిసాన్ న్యాయ్ (రైతులకు న్యాయం) హామీలను కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని మంత్రి సురేఖ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే శ్రామిక లోకానికి మంచి రోజులు వస్తాయని అన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోదీ ప్రభుత్వానికి కార్మికులంతా సంఘటితమై పార్లమెంటు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని మంత్రి సురేఖ పిలుపునిచ్చారు.

# ట్యాంకర్ల వసూలు దందా




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

హైదరాబాద్ నగరంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నీటి ఎద్దడి తలెత్తింది. భూగర్భజలాలు ఎండిపోయాయి. బోర్లు పనిచేయడం లేదు. తాగునీరు కూడా తగినంత జలమండలి అధికారులు విడుదల చేయడంలేదు. గతంలో రోజు మార్చి రోజు తాగు నీటిని విడుదల చేసేవారు. అయితే దాదాపు రెండు గంటల సేపు నీటిని విడుదల చేసేవారు. అయితే ఇప్పుడు గంట కూడా తాగు నీటిని విడుదల చేయడం లేదు. నీటి ధార కూడా తగ్గింది. దీంతో నగరంలో అనేక ప్రాంతాల్లో నీటి ఎద్దడి తలెత్తింది. బెంగళూరు నగరం అంత కాకపోయినా ఆ స్థాయిలో నీటి ఎద్దడి ఇంకా తలెత్తకపోయినా నీటి అగచాట్లు మాత్రం నగరవాసులకు తప్పడం లేదు.

**జలాశయాలన్నీ**

వర్షాలు కురియకపోవడంతో జలాశయాలన్నీ ఎండిపోయాయి. నీరు సక్రమంగా బోర్ల నుంచి అందడం లేదు. ఇంతకు ముందు గంటల కొద్దీ నడిచే బోర్లు ఇప్పుడు కనీసం అరగంట నడిచి నీరు లేక ఆగిపోతున్నాయి. దీంతో నగర వాసులు ట్యాంకర్లపై ఆధారపడక తప్పని పరిస్థితి ఏర్పడింది. ట్యాంకర్లను బుక్ చేసుకోవడానికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ కార్యాలయం అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఒక ట్యాంకర్ ను ఈరోజు బుక్ చేసుకుంటే మళ్లీ రెండు రోజుల పాటు ఆ ట్యాంకరు వారికి బుక్ కాదు. అదే సమయంలో ముందుగా బుక్ చేసుకున్న వారికి మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. రోజుకు 1.60 లక్షల ట్రిప్పులు ప్రస్తుతం ట్యాంకర్లు వేస్తున్నట్లు అంచనాలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా అపార్ట్‌మెంట్ వాసులు ముందుగా బుక్ చేసుకుంటుండటంతో వారికి ఫస్ట్ ప్రయారిటీ ఇస్తున్నారు.

**అధిక సొమ్మును వసూలు చేస్తూ**

ఒక పెద్ద ట్యాంకర్ ను ఐదు వందల రూపాయలు తీసుకోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ నిర్ణయించింది. అయితే ట్యాంకర్ తీసుకు వచ్చిన వారు మాత్రం జనాల నుంచి 650 రూపాయలు వసూలు చేస్తున్నారు. అదేమంటే ఇది ప్రయవేటు ట్యాంకర్ అంటూ నమ్మబలుకుతున్నారు. 650 రూపాయలు ఇస్తేనే ట్యాంకర్ నీళ్లు ఇస్తామని లేకుంటే వెనక్కు తీసుకెళతామని చెబుతుండటంతో విధిలేని పరిస్థితుల్లో ట్యాంకర్లను తెప్పించుకుంటున్నారు నగరవాసులు. మూడు రోజుల క్రితం బుక్ చేసినా ట్యాంకర్ రావడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో నగరంలో నీటి ఎద్దడి ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతుంది. జలమండలి అధికారులు మాత్రం కేవలం కొన్ని ప్రాంతాల్లోనే నీటి ఎద్దడి ఉందని,ఆ ప్రాంతాలకు ప్రాధాన్యత ఇస్తూ నీటిని సరఫరా చేస్తున్నామని చెబుతున్నారు.

# కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందా?

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఏ మాత్రం బాగాలేదన్న వార్తలు పార్టీ నేతలను కలవరపెడుతున్నాయి. ముఖ్యంగా కరువు, కరెంట్ వంటి సమస్యలు దాని మెడకు చుట్టుకునేలా ఉన్నాయన్న నివేదికలతో కాంగ్రెస్ అగ్రనాయకత్వం కొంత ఇబ్బంది పడుతుంది. లోక్ సభ ఎన్నికలను పీసీసీ చీఫ్ గా,తెలంగాణ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందంటే అది తన నాయకత్వం వల్లనే అన్న ధీమాతో ఉన్న ఆయనలో కొంత బెరుకుదనం కనిపిస్తున్నట్లే ఉంది. ఎందుకంటే పదే పదే దేవుళ్ల మీద ప్రమాణం చేస్తూ తమను నమ్మాలంటూ ప్రజలను వేడుకునే తీరు చూసిన వారికి ఎవరికైనా అదే అనిపించక మానదు.

**కరెంట్ కష్టాలు**

బ్యాడ్‌లక్ ఏంటంటే కాంగ్రెస్ కావాలని తెచ్చుకున్న కష్టాలు కావివి. ఈ ఏడాది ఎప్పుడూ లేనంత కరువు రాష్ట్రంలో నెలకొంది. పంటలు ఎండిపోయాయి. భూగర్భ జలాలు ఎండిపోయాయి. పంటలకు నీళ్లు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇక విద్యుత్తు సమస్య కూడా రేవంత్ సర్కార్ ను వెంటాడుతుంది. పైకి



కరెంట్ కోతలు లేవని చెబుతున్నా గతంలో కంటే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం, ఉక్కపోత కూడా అధికంగా ఉండటంతో విద్యుత్తు వాడకం కూడా ఎక్కువ అయింది. ఏప్రిల్ నెలలో రోజుకు నాలుగున్నర వేల మెగావాట్ల విద్యుత్తు వినియోగం అవుతుంది. గత ఏడాది చూసుకుంటే మూడున్నర వేల మెగావాట్లు మాత్రమే వాడకం అయ్యేది. అందువల్లనే కొన్ని ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పార్టీనేతలు చెబుతున్నా అవేమీ పట్టించుకునే పరిస్థితి జనంలో లేదు.

**కాటేసిన కరువు**

ప్రధానంగా రైతులు కొంత అసంతృప్తితో ఉన్నారన్న వార్తలు కూడా కాంగ్రెస్ ను కలవరం పెడుతున్నాయి. కరువుతో పంటలు చేతికి అందడం లేదు. గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులు నష్టపోతున్నారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని పరిస్థితులు ఇప్పుడు ఏర్పడ్డాయి. అయితే పండిన పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదన్న ఆవేదనలో రైతులున్నారు. మరోవైపు రైతు బంధు పథకంలోనూ కొందరికి కోతలు పెట్టడం కూడా రైతుల్లో అసంతృప్తికి కారణంగా తెలుస్తోంది. ఐదు ఎకరాలున్న వారికే రైతు బంధు ఇవ్వాలని రేవంత్ సర్కార్ ప్రాథమికంగా నిర్ణయించినట్లు వచ్చిన వార్తలతో పాటు అందరికీ రైతు బంధు పథకం అందకపోవడం కూడా కాంగ్రెస్ పాలన పట్ల కొంత అసంతృప్తి ఏర్పడిందన్నది కాదనలేని వాస్తవం. ఈ రెండు కారణాలు

కాంగ్రెస్ కావాలని నెత్తిమీదకు తెచ్చుకున్నవి కావు.. ప్రకృతి ప్రకోపం వల్లనే కాంగ్రెస్ కు శాపంగా మారిందని చెప్పాలి.

**కేసీఆర్ యాత్ర కూడా**

అందుకే రేవంత్ రెడ్డి పదే పదే రైతులను ఆకట్టుకునేందుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఆగస్టు 15వ తేదీలోపు చేస్తానని కనిపించిన దేవుళ్ల అందరి మీద ఒట్టేసి చెబుతున్నారు. మరో వైపు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ వైపు సానుభూతి కూడా కొంత ఉందంటున్నారు. ఎటూ రాష్ట్రంలో కాంగ్రెస్ ను గెలిపించాం కాబట్టి ఈసారి కేసీఆర్ కు ఓటేస్తే వచ్చే నష్టమేంటన్న ధోరణిలో కొన్ని వర్గాలున్నట్లు నివేదికలు అందుతున్నాయి. అదే ఇప్పుడు కాంగ్రెస్ లో హాట్ టాపిక్ గా మారింది. రేవంత్ రెడ్డి పార్లమెంటు నియోజకవర్గాలకు బాధ్యులైన వారితో పదే పదే మాట్లాడుతూ వారిని అలెర్ట్ చేస్తున్నారు. కేసీఆర్ బస్సు యాత్రకు కూడా మంచి స్పందన వస్తుండటం కూడా కాంగ్రెస్ గ్రాఫ్ కొంత తగ్గిందని చెప్పడానికి నిదర్శనమన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మొత్తం మీద రేవంత్ తో పాటు మంత్రులందరికీ ఈ ఎన్నికలు ఒక సవాల్ అని చెప్పక తప్పదు.

# సీఎం 'గారి' చిన్నచూపు

- అయ్యా సీఎం గారు శిక్షణకు పంపంరా మమ్ములను
- ఆర్డర్లు ఇచ్చారు కానీ ట్రైనింగ్ కి పంపడంలేదు
- పీసీ అభ్యర్థులకు మీరు కాకుంటే న్యాయమెవరు చేస్తారు.
- ప్రతోక్క అధికారి దగ్గరకు వెళ్తున్నాం కానీ మమ్ములను ఎవ్వరు పట్టించుకుంటాలేరు
- అమ్మాయిలు కూడా తిరుగుతూ అరిగోస పడుతున్నరు వాల్లమీద కనికరమెక్కడ.?
- మా కుటుంబాల్లో వెలుగు నింపారా తక్షణమే శిక్షణ అనుమతించాలి.
- ఎన్నికల వేలపక్కన బెట్టడం అన్యాయం
- మమ్ములను ఏదో ఒక ట్రైనింగ్ సెంటర్ కి పంపి శిక్షణ ఇప్పించండి
- ట్రైనింగ్ ఐజి అభిలాష బిస్తూ మేడం కనికరించాలి పీసి అభ్యర్థులను శిక్షణకు పంపాలి.
- పిసి అభ్యర్థులకు తక్షణం న్యాయం చేయాలి

జై భీమ్ సంస్థల అధినేత బరిగెల శివ



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

కానిస్టేబుల్ ఉద్యోగాలకు అర్హత సాధించిన అభ్యర్థులకు న్యాయం జరిగే విధంగా అండగా నిలబడి అలుపెరుగని పోరాటం చేసిన జై భీమ్ అధినేత బరిగెల శివ ప్రభుత్వ ఆదేశాల మేరకు డీజిపి అలాగే బోర్డు చైర్మన్ పరిధిలో విచారణ కమిటీ నిర్వహించుకొని పీసీ అభ్యర్థులు అటేస్టేషన్ ఫారంలో పొందుపరిచిన వివరాలును పరిగణలోకి తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల వారీగా నిఘావిభాగం నుండి పంపబడిన అభ్యర్థుల వ్యక్తిగత విచారణ నివేదికలను పరిశీలించి. రాష్ట్రవ్యాప్తంగా 158 మంది పిసి అభ్యర్థులకు క్లియరెన్స్ జారీచేస్తూ రాష్ట్ర పోలీస్ బోర్డు శాఖ కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. అందులో భాగంగా టిఎస్ఎస్పి విభాగం నుండి పీసీ 80 మంది అభ్యర్థులను తక్షణమే పోలీస్ శిక్షణకు అనుమతించిది. కానీ లా అండ్ అడ్డర్ సివిల్ 34 ఏఆర్ 31 ఎస్పిఎఫ్ 3 మొత్తం కలిపి 67 మంది పీసీ అభ్యర్థులను పోలీస్ బోర్డ్ ఉత్తర్వులకు అనుగుణంగా శిక్షణకు అనుమతించకపోవడం చాలా బాధగా ఉంది. విచారణలో భాగంగా అర్హులైన పీసీ అభ్యర్థులను శిక్షణకు అనుమతించాలని కోరుతున్నారు.కేసుల విచారణ పూర్తయ్యాక పీసీ అభ్యర్థుల శిక్షణపై నిర్లక్ష్య ధోరణి కొనసాగుతున్నందున ఈనెల 27న పీసి అభ్యర్థులు డీజీపి



కార్యాలయంలో ఆర్జి పెట్టుకున్నారు.కానీ వారు ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడం అభ్యర్థులను నిరాశకు గురిచేస్తుంది.అన్ని రకాల విచారణలు పూర్తై క్లియరెన్స్ పొందినప్పటికీ శిక్షణకు అనుమతించడంలో జాప్యం జరుగుతున్నందున పీసీ అభ్యర్థులు కుటుంబాలు కన్నీరు మున్నేరు అవుతుంది ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకొని వారికన్నా కళలను నెరవేర్చాలని వేడుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా అమ్మాయిలు సహితం ఉద్యోగ శిక్షణకు అనుమతించాలని చేస్తున్న పొరుబాటలో భాగంగా న్యాయం జరిగేలా సహకారం అందించాలని రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని, టీఎస్ఎల్పిఆర్బి చైర్మన్ అడిషనల్ డీజీ శ్రీనివాసరావును వారు మోరపెట్టుకుంటునారు.

# ప్రజ్వల్ రేవణ్ణను చట్ట ప్రకారం శిక్షించండి

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**
ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక కుంభకోణం రాష్ట్రాన్ని జాతీయ స్థాయిలో పరువు తీసింది. ప్రధాని నరేంద్ర మోదీకి నిజంగా దేశ ఆడబిడ్డల పట్ల శ్రద్ధ ఉంటే ప్రజ్వల్ రేవణ్ణను ఎక్కడ ఉన్నా బయటికి లాగి దేశ చట్ట ప్రకారం శిక్షించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ దాసరి డిమాండ్ చేశారు. విదేశాలకు పారిపోయిన జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ నగరంలోని ఫ్రీడం పార్క్ వద్ద నిరసనకు దిగింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజ్వల రేవణ్ణకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మోహన్ దాసరి మాట్లాడుతూ.. దేశంలోనే ఇది అతిపెద్ద సెక్స్ స్కాండల్ అని, హాసన్ జిల్లాలో ఇలాంటి దుమారం జరగడం రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసిందన్నారు. 300 మందికి పైగా మహిళలు అత్యాచారానికి గురయ్యారు, మైనర్లపై కూడా లైంగిక వేధింపులకు గురయ్యారు. దాదాపు 3000కు పైగా వీడియోలు ఉన్నాయని చెబుతున్నారు. 'భేటీ పడావో భేటీ పడావో బచావో' అంటూ ప్రధాని మోదీ చెప్పేది ఇదేనా? అని అడిగాడు. ఇప్పటి వరకు ఒకరిద్దరు మాత్రమే ఫిర్యాదు చేశారని, అయితే వీడియోల్లోని బాధిత మహిళలందరితో సిట్ మాట్లాడి వారికి రక్షణ కల్పించాలన్నారు. పోస్కో కేసు పెట్టాలి. ఒకట్రెండు ఎఫ్ఐఆర్‌లు పెడితే కేసు ఆగదు, మహిళలంతా ముందుకు వచ్చి నిజం చెప్పాలి. ప్రజ్వల్ రేవణ్ణ అనే భోగ రాక్షసుడికి బతికే అర్హత లేదు, ఉరితీయాలి. ప్రధాని మోదీకి తన చర్యల గురించి తెలియదా? బీజేపీ నేతలకు తెలుసునని హెచ్‌డీ కుమారస్వామి స్వయంగా ఓ ఇంటర్వ్యూలో అంగీకరించారు. విషయం తెలిసి కూడా ఆయనకు టికెట్ ఎందుకు ఇచ్చారు? ఆయనకు అనుకూలంగా ప్రచారం చేయడం ఎందుకు? అని మోహన్ దాసరి ప్రశ్నించారు. 'ప్రజ్వోల్ల రేపన్న', 'మోడీ పరివార్ దేశ్‌కే సంచాకర్', 'మోడీ మాట్లాడాలి', 'మోడీ సమాధానం చెప్పాలి', 'కామ పిశాచి తొలగలి', 'బాలత్కారీ జనతా పార్టీ', 'బ్లూజేపీకి ధిక్కరణ' వంటి నినాదాలు హోరెత్తాయి. ఈ ప్రతిఘటన కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. రమేష్ బెల్లంకొండ, రాష్ట్ర కార్యదర్శి ఉషామోహన్, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ జగదీష్ వి. సదమ్, బెంగళూరు మహిళా విభాగం అధ్యక్షురాలు వీణా సరావు, బెంగళూరు నగర అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్, యూత్ యూనిట్



అధ్యక్షుడు లోహిత్ హనుమాపురా, హరిహరన్, గోపాల్ మహిళా నాయకులు మహాలక్ష్మి, అంజనాగౌడ, భానుప్రియ, అశోక్ మృత్యుంజయ, శశిధర్ ఆరాధ్య, అనిల్ నాచప్ప, జ్యోతిష్ కుమార్, పలువురు నాయకులు వందలాది మంది పాల్గొన్నారు.

# గ్రూప్ 1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జై భీమ్ న్యూస్**
టిఎస్‌పిఎస్‌సి గ్రూప్ 1 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్ష కేంద్రాలలో సదుపాయాల కల్పన వివరాలు సమర్పించాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కార్యదర్శి నికోలస్ అన్నారు. మంగళవారం అన్ని జిల్లాల నోడల్ అధికారులు, పోలీస్ నోడల్ అధికారులతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూన్ 9 న జరుగనున్న గ్రూప్ 1 పరీక్ష నిర్వహణకు పరీక్ష కేంద్రాలను ఇప్పటికే గుర్తించామని, ఆయా కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు, సీటింగ్, మరుగుదొడ్లు, విద్యుత్ సరఫరా, సి సి కెమెరాలు తదితర ఏర్పాట్ల పై చెక్ లిస్ట్ ప్రకారం పరిశీలించి నివేదికలు పంపించాలని తెలిపారు. పరీక్ష సమయంలో అభ్యర్థులను విస్తృత తనిఖీ చేయడం, ఎలాంటి వస్తువులు అనుమతించడం జరగదని వివరంగా తెలియజేశారు. కమిషన్ ఆదేశాల మేరకు పరీక్షను సజావుగా నిర్వహించాలని తెలిపారు. బందో బస్తు కేంద్రాల వద్ద ఏర్పాటుచేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి మాట్లాడుతూ, జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ చంద్రయ్య, ఆర్సీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఖర్చును తప్పక నమోదు చేయాలి



**మహబూబాబాద్ జిల్లా, జై భీమ్ న్యూస్**
పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చును తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్, వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ, రాం కుమార్ గోపాల్, పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ సమక్షంలో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యరులు, వారి ప్రతినిధులకు ఎన్నికల వ్యయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్లు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని, ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి, కేంద్ర బలగాలతో చెక్ పోస్టుల వద్ద నిరంతరం 24ఐ7 పటిష్ట బందోబస్తు నిర్వహిస్తుంటారని, సర్టిఫికేషన్ అనుమతులను నిర్ధారిత సమయంలో పొందాలని, తప్పకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతీ ఖర్చును రిజిస్టర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు సహాయ రిటర్నింగ్ అధికారులు లెనిన్ వత్సల్ టొప్పో, ఎం డేవిడ్, మహబూబాబాద్ ఆర్డీఓ ఎల్ అలివేలు, తహసీల్దార్ భగవాన్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో కూడిన విద్యాబోధనా శ్రీరామ విద్యాలయంతోనే సాధ్యం..




**జై భీమ్ న్యూస్,తిమ్మాపూర్:**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీరామ విద్యాలయం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలోని విద్యార్థులు ఎస్ ఎస్ సి 2024 పబ్లిక్ ఎగ్జామ్స్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించారని కరస్పాండెంట్ అచ్చి.బాస్కరాచార్యలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబద్ధతతో కూడిన విద్యా బోధనే లక్ష్యంగా గత ఇరవై ఎనిమిది సంవత్సరాలుగా మండల స్థాయిలో అగ్రగామిగా నిలుస్తు అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్న ఏకైక విద్యాసంస్థ అని అన్నారు. ఫలితాల్లో జి.రష్మిత 10/10 జి.పి.ఏ, వి.అజయ్ 9.8 జి.పి.ఏ, పి.ఆశ్రిత 9.7 జి.పి.ఏ ని సాధించి విజయబావుట ఎగురవేశారన్నారు. ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థి, విద్యార్థినిలను పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల బృందం అభినందించారు..

# మహిళల అణచివేతను ప్రోత్సహిస్తారా?




**ఢిల్లీ జై భీమ్ న్యూస్ :**
మహిళలపై అత్యాచారాలు, దోపిడీయే బీజేపీలో ఎన్నికల టిక్కెట్టుకు ప్రమాణమా? ఢిల్లీ ఎమ్మెల్యే, అసెంబ్లీ చీఫ్ విప్, ఆమ్ ఆద్మీ పార్టీ కర్ణాటక రాష్ట్ర ఇంచార్జి దిలీప్ పాండే బీజేపీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హాసన్ ఎన్డీయే అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ణపై 3000కు పైగా అసభ్యకర వీడియోలు విడుదలయ్యాయన్నారు. బీజేపీ కూటమి భాగస్వామి, జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ తరపున ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ముందు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఇదేనా బీజేపీ సంస్కృతి? పలువురు మహిళలపై లైంగిక వేధింపుల అంశంపై బీజేపీ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బ్రిజ్‌భూషణ్ నుంచి ప్రజ్వల్ రేవణ్ణ వరకు ఇలాంటి మహిళా దోపిడీదారులు బీజేపీలో కనిపిస్తారు. రేపిస్టులకు ప్రధాని మోదీ మద్దతివ్వడం చూసి దేశంలోని మహిళా ఓటర్లు నిరాశ చెందుతున్నారు. ప్రజ్వల్ రేవణ్ణ వీడియో కేసు దేశంలోనే అతిపెద్ద సెక్స్ స్కాండల్ అని ఆరోపించారు. ప్రజ్వల్ రేవణ్ణ విషయంపై పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు విజయేంద్రకు లేఖ రాసి హెచ్చరించిన హాసన్ బీజేపీ ఎమ్మెల్యే ప్రీతమ్ గౌడను, అలాంటి వ్యక్తితో పొత్తు పెట్టుకుని టికెట్ ఎలా ఇచ్చారని దిలీప్ పాండే ప్రశ్నించారు. 3000 వీడియోలలో, మహిళలు మరియు మైనర్లపై లైంగిక వేధింపుల ఆరోపణలు ఉన్నాయి. అతనిపై పోస్కో చట్టం కింద కేసు నమోదు చేయాలి కానీ కేవలం ఐపీసీ చట్టం కింద మాత్రమే కేసు నమోదు చేయడం వెనుక ఎవరి కుట్ర ఉందో ఇప్పుడు భారత ప్రజలకు తెలియాల్సి ఉంది. అలాంటి రేపిస్టును దేశం నుంచి ఎలా వెళ్లడు? ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మహిళలపై హింసను విస్మరిస్తారా లేదా మహిళల అణచివేతను ప్రోత్సహిస్తారా? వేల మంది ఆడపడుచుల సౌభాగ్యానికి మోడీ పరోక్షంగా మద్దతు పలికినట్లు కాదా? ప్రజ్వల రేవణ్ణకు ఇచ్చే ప్రతి ఓటు ప్రధాని మోడీకి పడితే, ఆయన చేసిన ప్రతి పాపంలో మోడీ కూడా పాలు పంచుకుంటారని అన్నారు.

# ఆరోగ్యమైన జీవితానికి వ్యాయమం సాధన చేయండి




**వరంగల్, జై భీమ్ క్రైమ్ న్యూస్**
పదవీవిరమణ అనంతరం కూడా తమ వ్యక్తిగత ఆరోగ్యం కోసం వ్యాయమం నిరంతరం సాధన చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారులకు సూచించారు. వరంగల్ పోలీస్ విభాగంలో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి మంగళవారం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులను వరంగల్ పోలీస్ కమిషనర్ ఘనంగా సత్కరించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పోలీస్ అధికారుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పదవీవిరమణ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని, పదవీవిరమణ చేస్తున్న సబ్ఇన్స్‌స్పెక్టర్లు బి వెంకటేశ్వర్లు, యం రాజు, ఏఆర్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి, హెడ్‌కానిస్టేబుళ్ళు బి తిరుపతి, కె.బిక్షపతి, కానిస్టేబుల్ బాలయ్యలను వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాతుడుతూ సుదీర్ఘ కాలంగా పోలీస్ శాఖలో పనిచేయడంమే కాకుండా క్లిష్టసమయాల్లో విధులు నిర్వహించి నేడు శాంతియుతమైన వాతరణం కల్పించడంలో వీరు ప్రధాన కారుకులని, నేటి తరం పోలీసులకు వీరు స్ఫూర్తిగా నిలుస్తారని, ముఖ్యంగా పోలీసులు తమ విధుల్లో రాణించడం ప్రధాన కారణం వారి కుటుంబ సభ్యులని, కుటుంబ సభ్యులు ఇచ్చిన సహకారంతోనే పోలీసులకు అప్పగించిన పనుల్లో రాణిస్తున్నారని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమములో అదనపు డిసిపిలు రవి, సంజీవ్, సురేష్‌కుమార్, ఏసిపిలు పార్ధసారధి, అనంతరయ్య, ఆర్ఐలు శ్రీధర్, శ్రీనివాస్, స్పర్జన్ రాజ్, చంద్రశేకర్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్‌కుమార్‌తో పాటు పదవీవిరమణ పోందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పాల్గోన్నారు.

# ఓటింగ్ వందశాతం నమోదు చేసేలా అవగాహన

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**
జిల్లాలో వంద శాతం పోలింగ్ నమోదు చేసేందుకు ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని మెప్మా ప్రాజెక్టు అధికారి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఏపిడిలు పేర్కొన్నారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా కాజీపేట, సిఆర్‌సి సెంటర్ నుండి కాజీపేట ట్రాఫిక్ జంక్షన్ వరకు స్వయం సహాయక సంఘాల సభ్యులు, రిసోర్స్ పర్సన్‌లు మరియు నగర ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని నినాదాలు చేసి తాము నిష్పక్షపాతంగా తప్పకుండా తమ ఓటుహక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. ర్యాలీ అనంతరం ఇంటింటికి




ప్రచారం నిర్వహించి మహిళలకు కుంకుమ బొట్టును అందించారు. సంబంధిత పోలింగ్ స్టేషన్లలో వారి ఓట్లను ఎన్‌క్యాష్ చేయడం ద్వారా ఓటు ప్రాముఖ్యత, మే 13న జరిగే లోకసభ ఎన్నికల పోలింగ్‌లో పాల్గొని తమ ఓటును వినియోగించుకోవడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెప్మా డిఎంసి, ఏడిఎంసి, సిఓఎస్‌లు పాల్గొన్నారు

# సెలవులు ముగిసేలోగా మరమ్మతు పనులు పూర్తి చేయాలి



**వేములవాడ, జై భీమ్ న్యూస్**
వేసవి సెలవులు ముగిసేలోగా ఆయా పాఠశాలల్లో మౌలిక వసతుల మరమ్మతు పనులు చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కింద వేములవాడ రూరల్ మండలం లోని వట్టెంల, ఫాజుల్ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో చేయనున్న మరమ్మతు పనుల ప్రణాళికను కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి తో కలిసి మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయా స్కూల్ లలో తరగతి గదులు, మరుగు దొడ్లు, నీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అమ్మ ఆదర్శ పాఠశాల కింద తరగతి గదులు, మరుగు దొడ్ల లో మరమ్మతు పనులు చేయించాలని సూచించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తాగు నీటి వసతి కల్పించాలని ఆదేశించారు. తరగతి గదులలో ఫ్యాన్లు, ట్యూబ్ లైట్లు అవసరం మేరకు ఏర్పాటు చేయాలని వివరించారు. ఆయా పనులు త్వరగా మొదలు పెట్టి నాణ్యతా ప్రమాణాల ప్రకారం పూర్తి చేయించాలని ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు. ఇక్కడ జడ్పీ సీఈవో ఉమారాణి, డీఈఓ రమేష్ కుమార్, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ ఉద్యోగి రాజశేఖర్ పదవి విరమణ



**వేములవాడ, జై భీమ్ న్యూస్**
వివిధ హోదాలో పని చేసుకుంటూ పర్యవేక్షణ గా పనిచేసేన కే. రాజశేఖర్ పదవి విరమణ గావించారు ఈ సందర్భంగా రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ గౌరవ అధ్యక్షులు సిరిగిరి శ్రీరాములు ఏఈఓ ప్రతాప నవీన్ పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్ వరి నర్సయ్య అరుణ్ నాగుల మహేష్ ఎడ్ల శివ సాయి తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ నోటికొచ్చిన అబద్ధాలు మాట్లాడుతున్నారు..

**కూసుమంచి, జై భీమ్ న్యూస్**

పదేళ్లు పాలన చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నోటికొచ్చిన అబద్దాలు మాట్లాడుతున్నారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్సభ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కూసుమంచి మండల కేంద్రంలో ని బస్టాండ్ సెంటర్లో రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరితో రోడ్డు షో లో బట్టి పాల్గొని మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూం ఇళ్ళు, ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి ఒక్క హామీని కూడా అమలు చేయని కేసిఆర్ ఈ రోజు మాట్లాడుతున్నాడని, కాంగ్రెస్ అధికారంలో రాగానే ఇచ్చిన హామీల్లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఆరోగ్య శ్రీ, రూ. 500 కె గ్యాస్ పథకాలు అమలు చేసామని అన్నారు. రైతులపైన కాంగ్రెస్ పార్టీకి నిబద్ధత ఉందని,తాము అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రైతులకు ఇన్సూరెన్స్ కట్టించామని అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల మెస్ బిల్లులు కట్టకపోతే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టిందని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కు మొదటి తారీకునే జీతాలు ఇస్తున్నమన్నారు. సిగ్గులేకుండా కరెంటు పోతుందని మాజీ ముఖ్యమంత్రి తన స్థాయిని మర్చిపోయి అబద్దాలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. గత ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ ను బండకేసి బాది ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నరన్నారు.సీతా రామచంద్రస్వామి సన్నిధిలో పేదలకు ఇళ్ళు ఇవ్వాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గానికి ఐదు వేలు ఇళ్ళు ఇస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షలు ఇస్తామని పేర్కొన్నారు. ఈ దేశ సంపదను వారికి అనుకూలంగా ఉన్న వారికి దోచిపెడుతున్నారని, బీఆర్ఎస్ బీజేపీ చేతులు కలిపి దేశాన్ని దోపిడీ చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. మీరందరూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.

**అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం: మంత్రి పొంగులేటి**

ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు,పెన్షన్ ప్రతి పేదవానికి ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతన్నలకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. గతంలో పది సంవత్సరాలు పాలించిన ఓ పెద్దాయన కర్ర పట్టుకొని మళ్ళీ మాయ మాటలు చెప్తూ మళ్లీ మన మధ్యకు వస్తున్నారని , ఒకసారి కర్ర కాల్చి వాత పెట్టాం మళ్లీ ఆ పార్టీ బీజేపీ పార్టీకి బీ పార్టీ అయిన బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ బొంద పెట్టాల్సిన అవసరం ఉందని విమర్శించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు రావాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని, ఎన్నికల్లో ఇచ్చిన




హామీలను కొన్నింటిని పూర్తి చేశామన్నారు. మతతత్వ పార్టీ అయిన బీజేపీని ఓడించాలి. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చెయ్యడం కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

**ఐదేండ్లు అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేస్తుంది: రఘురామ్ రెడ్డి**

తమకు ఐదేండ్లు అవకాశం ఇవ్వండి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను అమలు చేస్తుందని ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాకు ముగ్గురు పవర్ ఫుల్ మంత్రులు ఉన్నారని, కాంగ్రెస్ 150 రోజుల్లో ఆరు గ్యారెంటీ ల్లో ఐదు గ్యారెంటీ లు అమలు చేసిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పెయిల్ ఐయింది. ఇప్పుడు కేసీఆర్ వచ్చి కరెంటు లేదని ఓట్లు అడుగుతున్నారు. బీజేపీ ప్రభుత్వం అంబానీ, ఆదానీకి ఆస్తులను ధారాదత్తం చేసిందని విమర్శించారు. తనను గెలిపించి ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, రాయ నాగేశ్వరరావు, జిల్లా నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, మండల అధ్యక్షుడు మట్టె గురవయ్య, సీనియర్ నాయకులు మహమ్మద్ హాఫీజ్ ఉద్దీన్, కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, బజ్జూరు వెంకటరెడ్డి, ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు ఎవడ్రా చెప్పడానికి.. కార్యకర్తలపై ఎంపీ రేణుక చౌదరి ఫైర్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

ఖమ్మం జిల్లా కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో రసాభాసా చోటు చేసుకుంది. మూడు గ్రూపులుగా విడిపోయి నాయకుల ముందే రచ్చరచ్చ చేశారు. సమావేశంలో ఎంపీ రేణుకా చౌదరి మాట్లాడుతుండగా భట్టీ వర్గీయులు అడ్డుకున్నారు. దీంతో ఆమె పార్టీ శ్రేణులపై ఫైర్ అయ్యారు. మండల ప్రెసిడెంట్లు అని ఎవరెవరో కూర్చున్నారు. అందరూ నాకు కనపడటం లేదు.. అన్ని ఏరియాస్ నుంచి మండల ప్రెసిడెంట్స్ రాలేదని ఆమె పేర్కొన్నారు. ఇంత నిర్లక్ష్యం చేయడం సరికాదు. పదవుల కోసం పాకులాడటం, చిల్లర వేషాలు, నాటకాలు, మోసాలు మానేయండని ఆమె సూచించారు. సోషల్ మీడియాలో అడ్డగోలుగా పోస్టులు పెట్టుకుంటారు. మీకు పదవులు కావాలంటే ఏ బూతులో ఎన్ని ఓట్లు వచ్చాయో చూస్తాం అన్న రేణుక చౌదరి వ్యాఖ్యలకు కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గొడవ చేశారు. మీరు ఇన్ని రోజులు సైలెంట్‌గా ఉండి




ఇప్పుడు వొచ్చి మాకు నీతులు చెప్తే ఎలా అని కార్యకర్త అనగానే నువ్వు ఎవడ్రా చెప్పడానికి అంటూ కార్యకర్తపై రేణుక చౌదరి ఫైర్ అయ్యారు. సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు ఎంత నచ్చ చెప్పినా విన కుండా కార్యకర్తలు నానా హంగామా సృష్టించారు.

# ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న కాంగ్రెస్

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్ :**

100 సంవత్సరాల ఉస్మానియా యూనివర్సిటీ ప్రతిష్ఠను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. కరెంటు, నీళ్లు ఇవ్వలేమని విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టళ్లను ఖాళీ చేయాలని ప్రభుత్వం విద్యార్థులకు నోటీసులు ఇచ్చిందన్నారు. విద్యార్థులకు నోటీసులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.మంగళవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వీసీ పర్మిషన్



లేకుండా చీఫ్ వార్డెన్‌కు నోటీసులు ఎలా ఇస్తారన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించిన తర్వాత చీఫ్ వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారని గుర్తుచేశారు.చిన్న అధికారిని బలి చేసి చేతులు దులుపుకునేలా ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. పై స్థాయి అధికారులకు తెలియకుండా చీఫ్ వార్డెన్‌కు సంబంధిత సర్క్యూలర్ జారీ చేసే అధికారం ఉండదని చెప్పారు. ఈ విషయంలో షోకాజ్ నోటీసులు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో 4వ సెమిస్టర్ పరీక్షలు ఉంటే సెలవులు ఇస్తామని ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. యూనివర్సిటీలో చదివే విద్యార్థులు అంతా బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన వారేనని చెప్పారు. యూనివర్సిటీ నుంచి విద్యార్థులను వెల్లగొట్టే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వ చేతగానితనానికి ఎస్సీ అధికారికి షోకాజ్ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఫైర్ అయ్యారు. ఈ విషయంలో యూనివర్సిటీ విద్యార్థులు అంతా ఏకం కావాలని.. కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టాలని ఎర్రోళ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# తండ్రిని పట్టించుకోని కొడుకులు..

**సిద్దిపేట జై భీమ్ న్యూస్ :**

కొడుకులు పున్నాగ నరకం నుంచి తప్పిస్తారని ఆశపడిన ఆ తండ్రికి కష్టాలే ఎదురయ్యాయి. కష్ట, నష్టాలకు ఓర్చి కొడుకులను పెంచి పెద్ద చేస్తే పట్టించుకోవడం లేదని ఓ తండ్రి ఆవేదన చెందాడు. తన యావదాస్తినిదేవుడి పేర రాసేందుకు సిద్ధమయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. సిద్దపేట జిల్లా చిన్న కోడూరు మండలం అలీపూర్‌కు చెందిన బాలయ్య( తన కొడుకులు అన్నం పెట్టట్లేదని, సరిగా చూసుకోవట్లేదని మనస్థాపానికి గురయ్యాడు.తన యావదాస్తిని కొండగట్టు అంజన్నకు సమర్పించేందుకు సిద్ధమయ్యాడు. తాను తీసుకున్న నిర్ణయం ప్రకారం కొండగట్టుకు చేరుకుని అనంతరం తనతో పాటు తీసుకువచ్చిన తన ఆస్తికి సంబంధించిన పత్రాలను కొండగట్టు దేవస్థానంలోని హుండీలో వేసేలా నిర్ణయం తీసుకున్నారు.ఆస్తి పత్రాలు హుండీలో వేస్తే చెల్లదని పూజారులు చెప్పడంతో చివరి నిమిషం లో తన ఆలోచన మార్చుకు న్నాడు. ఆస్తిని కొండగట్టు అంజన్న పేరుతో పట్టా చేస్తానని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాల్సింది గా అధికారు లను కోరారు. అందుకు అధికారులు సరేననడంతో బాలయ్య వెనుదిరిగాడు.



# ప్రియమైన తల్లిదండ్రులారా..

**వేములవాడ, జై భీమ్ న్యూస్**

మేము గత 10 నెలలుగా మీ పిల్లల సంరక్షణను ఆనందించాము. వారు పాఠశాలకు రావడాన్ని ఇష్టపడతారని మీరు గమనించాలి. తదుపరి రెండు నెలలు వారి సహజ రక్షకునితో అంటే మీతో గడుపుతారు. ఈ సమయం వారికి ఉపయోగకరంగా మరియు సంతోషంగా ఉండేలా మేము మీకు కొన్ని చిట్కాలను అందిస్తున్నాము.

– మీ పిల్లలతో కనీసం రెండుసార్లు భోజనం చేయండి. రైతుల ప్రాముఖ్యత, వారి కృషి గురించి చెప్పండి. మరియు వారి ఆహారాన్ని వృథా చేయవద్దని చెప్పండి.

– తిన్న తర్వాత వారి ప్లేట్లను వారి స్వంతంగా కడగనివ్వండి. ఇలాంటి పనుల ద్వారా పిల్లలకు శ్రమ విలువ అర్థమవుతుంది.

– వారు మీతో వంట చేయడంలో మీకు సహాయం చేయనివ్వండి. వారికి కూరగాయలు లేదా సలాడ్ సిద్ధం చేయనివ్వండి.

– ముగ్గురు పొరుగువారి ఇళ్లకు వెళ్లండి. వారి గురించి మరింత తెలుసుకోండి మరియు సన్నిహితంగా ఉండండి.

– తాతయ్యల ఇంటికి వెళ్లి పిల్లలతో కలిసిపోనివ్వండి. మీ పిల్లలకు వారి ప్రేమ మరియు భావోద్వేగ మద్దతు చాలా ముఖ్యం. వారితో చిత్రాలు తీయండి.

– వారిని మీ పని ప్రదేశానికి తీసుకెళ్లండి, తద్వారా మీరు కుటుంబం కోసం ఎంత కష్టపడుతున్నారో వారికి అర్థం అవుతుంది.

– ఏ స్థానిక పండుగ లేదా స్థానిక మార్కెట్‌ను మిస్ చేయవద్దు.

– కిచెన్ గార్డెన్‌ని రూపొందించడానికి విత్తనాలు విత్తడానికి మీ పిల్లలను ప్రేరేపించండి. మీ పిల్లల అభివృద్ధికి చెట్లు మరియు మొక్కల గురించి తెలుసుకోవడం కూడా చాలా ముఖ్యం.

– మీ బాల్యం మరియు మీ కుటుంబ చరిత్ర గురించి పిల్లలకు చెప్పండి.

– మీ పిల్లలను బయటకు వెళ్లి ఆడనివ్వండి, వారు గాయపడనివ్వండి, మురికిగా ఉండనివ్వండి. అప్పుడప్పుడు పడిపోవడం మరియు నొప్పిని భరించడం వారికి మంచిది. సోఫా కుషన్ల వంటి సౌకర్యవంతమైన జీవితం మీ పిల్లలను సోమరిగా చేస్తుంది.ఈ సెలవులలో..అమ్మాయి అబ్బాయి అనే తేడా లేకుండా నీటిలో ఈత నేర్పించండి సైకిల్ తొక్కడం వంటివి నేర్పించండి

– వారికి కొన్ని జానపద పాటలను ప్లే చేయండి.

– మీ పిల్లల కోసం రంగురంగుల చిత్రాలతో కూడిన కొన్ని కథల పుస్తకాలను తీసుకురండి.

– మీ పిల్లలను టీవీ, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లకు దూరంగా ఉంచండి. వీటన్నింటికీ తన జీవితమంతా వెచ్చించాడు.

– వారికి చాక్లెట్లు, జెల్లీలు, క్రీమ్ కేకులు, చిప్స్, ఎరేటెడ్ డ్రింక్స్ మరియు పఫ్స్ వంటి బేకరీ ఉత్పత్తులు మరియు సమోసాల వంటి వేయించిన ఆహారాలు ఇవ్వడం మానుకోండి.

– మీ పిల్లల కళ్లలోకి చూడండి మరియు మీకు ఇంత అద్భుతమైన బహుమతిని ఇచ్చినందుకు దేవునికి ధన్యవాదాలు. రాబోయే కొద్ది సంవత్సరాలలో, వారు కొత్త ఎత్తులో ఉంటారు.తల్లిదండ్రులుగా, మీరు మీ పిల్లలకు మీ సమయాన్ని కేటాయించడం చాలా ముఖ్యం.

మీరు తల్లితండ్రులైతే, ఇది చదివిన తర్వాత మీ కళ్ళు తడిగా మారతాయి. మరియు మీ కళ్ళు తడిగా ఉంటే, మీ పిల్లలు నిజంగా ఈ విషయాలన్నింటికీ దూరంగా ఉన్నారని కారణం స్పష్టంగా తెలుస్తుంది. ఈ అసైన్‌మెంట్‌లో వ్రాసిన ప్రతి పదం మనకు చెబుతుంది, మనం చిన్నతనంలో, ఇవన్నీ మన జీవనశైలిలో ఒక భాగంగా పెరిగాయి, కానీ ఈ రోజు మన పిల్లలు వీటన్నింటికీ దూరంగా ఉన్నారు, దాని కారణంగా మనం...

**హ్యాపీ హాలిడేస్...??**

**వేములవాడ ఎండి. షరీఫ్**

# త్వరలో మార్పు తధ్యం

**సూర్యాపేట, జై భీమ్ న్యూస్ :**



తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది. కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిఅన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట నియోజ కవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని, వారి రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు.బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు.నోటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు. ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు. బీజేపీకి రేవంత్‌తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి డిమాండ్ చేశారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తధ్యం అన్నారు.


# పాలస్తీనాకు సంఘీభావంగా వెల్లువలా విద్యార్థుల ఉద్యమం

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
పాలస్తీనాకు సంఘీభావంగా అమెరికా యూనివర్సిటీల్లో గత రెండు వారాలుగా కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమం ఇప్పుడు యూరప్, ఆస్ట్రేలియాల్లోని యూనివర్శిటీలకు కూడా విస్తరించింది. ఈ ఉద్యమాల వెల్లువను చూసి బెంబేలెత్తుతున్న ఆయాదేశాల్లోని ప్రభుత్వాలు వీటిపై ఉక్కుపాదం మోపుతున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతను ఆపాలని, అమెరికన్లు పన్నుల రూపంలో చెల్లించన డబ్బును దురాక్రమణ దారు ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, సాయం రూపంలో మళ్లించే విధానానికి స్వస్తి పలకాలని కోరుతూ విద్యార్థులు యూనివర్సిటీ కేంపస్‌లలో గుడారాలు వేసుకుని ఆందోళన సాగిస్తున్నారు. పోలీసు అణచివేత చర్యలను కూడా లెక్క చేయకుండా ప్రపంచవ్యాప్తంగా ఈ ఆందోళనలు విస్తరిస్తున్నాయి.. ఈ దాడులు, యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుపై దేశీయంగా, అంతర్జాతీయంగా కూడా ఒత్తిడి పెరుగుతోంది. ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా అమెరికన్ యూనివర్శిటీల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. న్యూయార్క్ నుండి కాలిఫోర్నియా వరకు ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల వర్శిటీలను మూసివేసి, ఆందోళనా శిబిరాలను తొలగించారు. అమెరికా కేంపస్‌ల వ్యాప్తంగా గత రెండు వారాల్లో 900మందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేశారు. అమెరికా కేంపస్‌ల్లో ఎక్కడబడితే అక్కడ మూకుమ్మడి



అరెస్టుల దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అమెరికాలో మొత్తంగా 75చోట్ల కాలేజీ కేంపస్‌ల్లో ఆందోళనా శిబిరాలు వేసి విద్యార్థులు నిరసనలు తెలియచేస్తున్నారు. వాషింగ్టన్ యూనివర్శిటీ కేంపస్‌లో అరెస్టయిన వారిలో తాము వున్నామని గ్రీన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి జిల్ స్టెయిన్ తెలిపారు. వాషింగ్టన్ డిసి, కాలిఫోర్నియా, పిట్స్‌బర్గ్, బోస్టన్, మసాచుసెట్స్‌ల్లో కూడా పలువురు అరెస్టయ్యారు. కనెక్టికట్‌లోని యేలె యూనివర్శిటీలో వెయ్యి మందికి పైగా విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. చికాగో ఏరియాలో కూడా వేలాదిమంది ప్రదర్శనలో పాల్గొన్నారు.

# పన్నూ హత్యకు రా మాజీ అధికారి విక్రమ్ కుట్ర



**జై భీమ్ న్యూస్ డెస్క్:**
అమెరికా గడ్డపై ఖలిస్తాన్ అనుకూల ఉద్యమ నాయకుడు గుర్‌పత్వంత్ సింగ్ పన్నూ హత్యకు భారత ప్రభుత్వ అధికారి ఒకరు కుట్ర పన్నారని అమెరికా అధికారులు ఆరోపించిన వ్యక్తి పేరును వాషింగ్టన్ పోస్ట్ తన తాజా రిపోర్టులో వెల్లడించింది. పన్నూ హత్యకు కుట్ర పన్నింది రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) మాజీ అధికారి విక్రమ్ యాదవ్ అని తెలిపింది. పన్నూ హత్యకు కుట్ర జరుగుతున్న సమయంలో రా చీఫ్‌గా ఉన్న సమంత్ గోయల్ తీవ్ర ఒత్తిడిలో ఉండేవారని కూడా వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది. 'విదేశాల్లో ఉన్న సిక్కు ఉగ్రవాదులను అంతం చేయాలని గోయల్‌పై తీవ్ర ఒత్తిడి ఉండేది' అని పత్రిక తెలిపింది. విదేశాల్లో ఉన్న సిక్కు నాయకులను అంతం చేయడానికి రా చేస్తున్న కుట్రల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌కు సమాచారం తెలిసే ఉంటుందని కూడా పత్రిక పేర్కొంది. అమెరికా గడ్డపై పన్నూ హత్యకు ఒక గుర్తు తెలియని భారత ఆధికారి కుట్ర పన్నాడని గత ఏడాది నవంబర్‌లో అమెరికా ప్రాసిక్యూటర్లు పేర్కొన్నారు. వారి వాదనల ప్రకారం పన్నూను హత్య చేయడానికి ఒక కిల్లర్‌ను ఏర్పాటు చేసే బాధ్యతను విక్రమ్ యాదవ్‌కు అతనిపై అధికారులు అప్పగించారు. విదేశాల్లో ఉన్న సిక్కు నాయకులను అంతం చేయడానికి మోడీ ప్రభుత్వం 'రా'ను ఒక ఆయుధంగా వినియోగించుకుందని వాషింగ్టన్ పోస్ట్ ఆరోపించింది. అమెరికా ప్రాసిక్యూటర్లు చేసిన ఆరోపణలపై విచారణ చేయడానికి ఒక ఉన్నతస్థాయి కమిటీని మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అయితే కమిటీ కూర్పు, దాని దర్యాప్తు స్థితి గురించి ఎవరికీ తెలియదని వాషింగ్టన్ పోస్ట్ విమర్శించింది.

# పారిస్‌కూ పాకిన విద్యార్థుల ఆందోళనలు

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
గాజా యుద్ధానికి వ్యతిరేకంగా అమెరికాలోని విశ్వవిద్యాలయాల్లో కొనసాగుతున్న ఆందోళనలు ఫ్రాన్స్ రాజధాని పారిస్‌నూ కుదిపేస్తున్నాయి. సోమవారం సర్బాన్ యూనివర్సిటీలో విద్యార్థులు పాలస్తీనా అనుకూల ప్రదర్శనలు నిర్వహించారు. భారీ పాలస్తీనా జెండాతో 100కి పైగా విద్యార్థులు ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అమెరికాలోని పలు యూనివర్సిటీ ప్రాంగణాల్లో గుడారాలు వేసుకొని విద్యార్థులు తమ ఆందోళనలను ఇంకా కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలోనే హార్వర్డ్ యూనివర్సిటీలోని ప్రఖ్యాత జాన్ హార్వర్డ్ విగ్రహంపై పాలస్తీనా జెండాను ఎగరవేశారు.వాస్తవంగా దానిపై అమెరికా జెండా ఉంటుంది. ఎవరైనా విదేశీ ప్రతినిధుల వచ్చినప్పుడు వారి దేశ జెండాలను ఉంచుతారు. కానీ నిరసనకారులు అమెరికా జెండాను పక్కనపెట్టి.. పాలస్తీనాకు విముక్తి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆ దేశ జెండాను ఎగరవేశారు. హార్వర్డ్ ప్రతినిధి జొనాథన్ ఎల్ స్వెయిన్ ఈ చర్యను తీవ్రంగా ఖండించారు. ఇది విశ్వవిద్యాలయ నిబంధనలకు విరుద్ధమని వెల్లడించారు. ఈ ఘటన కారకులపై క్షమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తొలుత న్యూయార్క్‌లోని కొలంబియా విశ్వవిద్యాలయంలో మొదలైన ఈ ఆందోళనలు అగ్రరాజ్యమంతా విస్తరించిన సంగతి తెలిసిందే. దాదాపు 900 మందికి పైగా విద్యార్థులను ఇప్పటివరకు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. శాంతియుత నిరసనల హక్కును తాము గౌరవిస్తామని జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ వెల్లడించారు. అయితే విద్వేషపూరిత ప్రసంగాలను మాత్రం తీవ్రంగా ఖండిస్తామన్నారు.

# మోడీ హయాంలో దిగజారిన ఎన్‌హెచ్‌ఆర్‌సి ప్రతిష్ట

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**
రాజ్యాంగ సంస్థలను, ప్రజాస్వామిక వ్యవస్థలను ఒక పథకం ప్రకారం నిర్వీర్యం చేస్తున్న కేంద్రంలోని మోడీ పభుత్వం చివరికి జాతీయు మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి)ని కూడా వదల్లేదు. ఆరెస్సెస్ భక్తులతో నింపేయడంతో ఆ కమిషన్ విశ్వసనీయత ప్రశ్నార్థకంగా మారింది. గత పదేళ్లలో దేశంలో దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలపై దాడులు పెరిగిపోయాయి. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు బనాయించి జైలులో పెడుతున్నారు. గౌరి లంకేష్, దబోల్కర్, పన్సారే వంటివారిని దారుణంగా హత్యచేశారు. ఇంత జరుగుతున్నా జాతీయ మానవ హక్కుల కమిషన్ చోద్యం చూస్తూ కూర్చొందే తప్ప ఎలాంటి జోక్యం చేసుకోలేదు. ఎన్‌హెచ్ ఆర్‌సి నిష్క్రియా పరత్వం వల్లే మానవ హక్కుల ఉల్లంఘనలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని హక్కుల కార్యకర్తలు విమర్శిస్తున్నారు. ఐరాస మానవ హక్కుల సంస్థ (యుఎన్‌హెచ్‌ఆర్‌సి) పదే పదే హెచ్చరించినా ఎన్‌హెచ్ ఆర్‌సి తీరు మారలేదు. ఈ ఏడాది మార్చి 26న అమ్నెస్టీ ఇంటర్నేషనల్, హ్యూమన్ రైట్స్ వాచ్‌లతో సహా 9 మానవ హక్కుల గ్రూపులు జిఎఎన్‌హెచ్‌ఆర్‌ఐకి ఒక లేఖ రాశాయి. ఎన్నికల వేళ భారతదేశంలో పౌర సమాజంపై ఆంక్షలు పెరుగుతున్నాయని, మైనారిటీల పట్ల వివక్ష నెలకొందంటూ ఆందోళన వ్యక్తం చేశాయి. ఈ నేపథ్యంలో బుధవారం జెనీవాలో జరగనున్న యుఎన్‌హెచ్‌ఆర్‌సి సమావేశంలో భారత్‌లో మానవ హక్కుల పరిస్థితి చర్చకు రానుంది. ఎన్‌హెచ్‌ఆర్‌సి గుర్తింపు రద్దు చేయడమో, లేక దాని గ్రేడ్ తగ్గించడమో చేస్తారన్న సంకేతాలు వెలువడు తున్నాయి. ఇప్పటికే రెండు సార్లు ఎన్‌హెచ్‌ఆర్‌సిపై ఐరాస మానవ హక్కుల సంస్థ చర్యలు తీసుకుంది. 2016లో ఎన్‌హెచ్‌ఆర్‌సి గుర్తింపును వాయిదా వేసింది. 2023లో రేటింగ్‌ను నిలిపేసింది. రేటింగ్ తగ్గించే పరిస్థితి ఇలా ఎదుర్కోనాల్సి రావడం మోడీ ప్రభుత్వానికి ఇది రెండోసారి.

# కృష్ణానగర్‌పై జాతీయస్థాయి దృష్టి



**జై భీమ్ న్యూస్ డెస్క్:**
పశ్చిమబెంగాల్‌లో జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ఆకర్షి స్తున్న నియోజక వర్గాల్లో నదియా జిల్లాలోని కృష్ణా నగర్ ఒకటి. పార్ల మెంట్‌లో ప్రశ్నలు లేవనె త్తడంలో నైతికత ప్రదర్శిం చలేదన్న ఆరోప ణలతో లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన టిఎంసి ఎం.పి. మహువా మొయిత్రా మళ్లీ ఇక్కడ పోటీ చేస్తున్నారు. లోక్‌సభ నుంచి బహిష్కృతురాలైన వెంటనే ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆమెను కృష్ణానగర్ అభ్యర్థిగా ప్రకటించారు.

అక్కడి నుంచే లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని మమత ప్రారంభించారు. బిజెపి అభ్యర్థిగా రాజ కుటుంబానికి చెందిన అమృతా రారు పోటీ చేస్తున్నారు. బెంగాల్ నవాబ్ సిరాజ్ ఉద్ దౌలాకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారితో కలిసి కుట్ర పన్నిన దివంగత రాజా కృష్ణచంద్ర రారు వారసత్వం అమృతకు ఉందని టిఎంసి ఆరోపిస్తోంది. ఈ విషయంపై ఆందోళన చెందవద్దని ప్రధాని నరేంద్ర మోడీ అమృతారారుకి ఫోన్ చేసి నచ్చచెప్పినట్లు వార్తలు వచ్చాయి. అదే సమయంలో లెఫ్ట్ ఫ్రంట్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే ఎస్ఎం సాది (సిపిఎం) కృష్ణానగర్‌లో పోటీ చేయడంతో టిఎంసి, బిజెపిల లెక్కలు తప్పే అవకాశం ఉందని నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది. దీంతో ఇక్కడ త్రిముఖ పోటీ నెలకొంది. రైతులు, సాధారణ కూలీలు ఉండే కృష్ణానగర్‌లో దాదాపు సగం మంది మైనారిటీ వర్గాలకు చెందినవారే.

సిపిఎం అభ్యర్థి సాదీ ప్రచారం జోరుగా సాగుతోంది. రోడ్ షోలతోపాటు వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రతి చోటా వేలాది మంది పాల్గొన్న ర్యాలీలు కనిపిస్తున్నాయి. కాగా ఈ నియోజకవర్గంలో నాల్గవ దశలో మే 13న ఎన్నికలు జరుగుతున్నాయి.

# కెన్యాలో డ్యామ్ కూలి 45 మంది మృతి

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
ఆఫ్రికా దేశం కెన్యాలో ఘోర ప్రమాదం జరిగింది. భారీ వర్షాల కారణంగా సోమవారం ఉదయం ఒక డ్యామ్ కూలిపోవడంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. ఈ ఘటనలో 45 మంది మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. కెన్యాలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రిఫ్ట్ వ్యాలీకి చెందిన మాయి మహియు పట్టణంలోని కిజాబె డ్యామ్‌లో నీటి ప్రవాహం పెరిగి గోడలు కొట్టుకుపోయాయి. ఫలితంగా ఆకస్మిక వరదలు సంభవించాయి. దిగువ ప్రాంతాల్లోకి నీరు ప్రవహించింది. పలు ఇళ్లు, ఒక ప్రధాన రహదారి ధ్వంసమైంది. వరదల్లో పలువురు గల్లంతైనట్లు తెలుస్తోంది. "డ్యామ్ ధ్వంసం కావడం వల్ల 45 మంది వరకు మృతి చెందారు. ఇది ఒక అంచనా మాత్రమే. ఇంకా పలువురు బురదలో చిక్కుకొని ఉన్నారు. వారిని వెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి" అని స్థానిక యంత్రాంగం వెల్లడించింది. కాగా.. భారీ వర్షాలకు ఇప్పటికే ఈ దేశంలో మరణాలు సంభవిస్తుండగా, డ్యామ్ ఘటనతో ఆ సంఖ్య 120కి చేరింది. ఎల్‌నినో వల్లే సాధారణం కంటే భారీ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. దీంతో ఇప్పటికే పాఠశాలలకు ఇచ్చిన మధ్యంతర సెలవుల్ని పొడిగించాల్సి వచ్చింది. ఇదిలాఉంటే.. పొరుగుదేశం టాంజానియాలో కూడా వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. దాంతో వరదలు, కొండచరియలు కారణంగా అక్కడ 150 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు.

# పతంజలి 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దు



**జై భీమ్ న్యూస్ డెస్క్:**
పతంజలికి చెందిన 10 దివ్య ఫార్మసీ ఉత్పత్తుల తయారీ లైసెన్స్ రద్దయింది. ఉత్తరాఖండ్ డ్రగ్ లైసెన్సింగ్ అథారిటీ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వాణిజ్య ప్రకటనలు ఇచ్చారని నిర్ధరణ అయిన నేపథ్యంలో ఈ మేరకు చర్యలు తీసుకుంది. వాణిజ్య ప్రకటన విషయంలో 'డ్రగ్స్ అండ్ మ్యాజిక్ రెమిడీస్ యాక్ట్', 'డ్రగ్స్ అండ్ కాస్మెటిక్ యాక్ట్'ను పతంజలి ఉల్లంఘించినట్లు అథారిటీ నిర్ధారించింది. ఉత్పత్తులకు సంబంధించి ప్రచారం చేసిన ప్రయోజనాలపై ఆధారాలను సమర్పించడంలో విఫలమైనట్లు తెలిపింది. అలాగే తమ వాదనను సమర్థించుకుంటూ ఇచ్చిన సమాధానం కూడా సంతృప్తికరంగా లేదని స్పష్టం చేసింది. ఆధునిక వైద్య విధానాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ.. పతంజలి సంస్థపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి విదితమే. దానిపై విచారణ జరిపిన న్యాయస్థానం-అసత్య, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇవ్వొద్దని హెచ్చరించింది. ఇకపై అలాంటివేవీ ఉండబోవని అప్పట్లో సంస్థ తరఫు న్యాయవాది కోర్టుకు హామీ ఇచ్చారు. అయినా, వాటిని ఉల్లంఘించటంతో కోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆదేశించింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది.

# ఉల్లంఘనలపై చర్యలు తీసుకుంటాం

**న్యూఢిల్లీ, జై భీమ్ న్యూస్**
బీజేపీపైనా, ఆ పార్టీ ప్రధాన ప్రచారకర్తలపైనా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చేసిన పలు ఫిర్యాదులపై కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) సానుకూలంగా స్పందించింది. ఫిర్యాదులను పరిశీలించి నిబంధ నలు ఉల్లంఘించిన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. సీపీఐ (ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణీ అలీ, పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు మురళీధరన్ సోమవారం సాయంత్రం 3.30 గంటల ప్రాంతంలో న్యూఢిల్లీలోని భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రధాన కార్యాలయానికి వెళ్లి ప్రధాన ఎన్నికల కమిషనర్, ఎన్నికల కమిషనర్లతో సమావేశమయ్యారు. బీజేపీ అధ్యక్షులు, ఆ పార్టీకి చెందిన ఇరత ప్రచారకర్తలపై సిపిఎం ఫిర్యాదులపై ఎన్నికల సంఘానికి వివరించారు. ముఖ్యంగా మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టేలా బీజేపీ నేతలు పదేపదే విద్వేష ప్రసంగాలు చేస్తుండటంపైనా, అవాస్తవాలను చెబుతూ ప్రజలను చీల్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు బీజేపీ పన్నుతున్న కుయుక్తులపైనా ఎన్నికల కమిషనర్ల వద్ద సీపీఐ(ఎం) ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి తోడు వాస్తవాలను తొక్కిపెట్టి అవాస్తవాలను ప్రచారం చేస్తూ బీజేపీ విద్వేష పూరిత కుట్రలకు వంత పాడుతున్న కొన్ని టీవీ వార్తా ఛానెళ్లు, మీడియా సంస్థల పాత్రపైన కూడా సీపీఐ(ఎం) నేతలు ఎన్నికల సంఘం ఆందోళన వెలిబుచ్చారు. ఇలాంటి నేతలపైనా, సంస్థలపైనా కఠిన చర్యలు తీసుకోవాలని విన్నవించింది. ఈ ఫిర్యాదుల పట్ల ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించిందని,



ఉల్లంఘనలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకుంటామన్న హామీ ఇచ్చిందని ఈసీలతో సమావేశం అనంతరం సీపీఐ(ఎం) నేతలు పేర్కొన్నారు. ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సహా ఆ పార్టీకి చెందిన ప్రధాన ప్రచారకర్తలు ఎన్నికల ప్రచార సభల్లో విద్వేష ప్రసంగాలు చేయడం, ఎస్‌సీ, ఎస్‌టీ, ఓబీసీ, మైనార్టీలు వంటి అణగారిన తరగతులకు చెందిన ప్రజలకు అందుతున్న రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించడం, తొలి, మలి విడత పోలింగ్ జరిగిన త్రిపుర వంటి చోట్ల బీజేపీ అక్రమాలకు పాల్పడటం వంటి ఘటనలపై సీపీఐ(ఎం) ఎన్నికల సంఘానికి పలుమార్లు ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే.

# సమ్మెలు, నిరసనలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న అర్జెంటైనా

**జై భీమ్ న్యూస్ డెస్క్:**
మే 6వ తేదీన అర్జెంటైనా రవాణా రంగ కార్మికులు సమ్మెకు దిగనున్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలకు నిరసనగా అన్ని రవాణా కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని యూనియన్ ఆఫ్ డాక్ అండ్ బేకాన్ వర్కర్స్ కార్యదర్శి జువాన్ కార్లోస్ షామిడ్ తెలిపారు. భూ జల, వాయు రవాణా మొత్తంగా ప్రభావితం కానుందని చెప్పారు. మితవాద అధ్యక్షుడు జేవియర్ మిలె అమలు చేస్తున్న తీవ్ర పొదుపు చర్యలు, విధానాలకు వ్యతిరేకత వ్యక్తం చేస్తూ జనరల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ లేబర్ (సిజిటి) రెండోసారి సార్వత్రిక సమ్మెకు పిలుపిచ్చింది. దానికి మూడు రోజులు ముందుగా రవాణా రంగ కార్మిక లోకం సమ్మెకు సిద్ధమైంది. దీనికి తోడు, మిలె అనుసరిస్తున్న ఆదాయపన్ను, కార్మిక సంస్కరణలను వ్యతిరేకిస్తూ యూనియన్ ఆఫ్ ఆయిల్ అండ్ సోయాబీన్ వర్కర్స్ ఆధ్వర్యంలో శాన్ లొరెంజోలో కార్మికులు సోమవారం నుండి నిరవధిక సమ్మెకు దిగుతున్నారు. దీనివల్ల 80శాతం చమురు మిల్లుల కార్యకలాపాలు దెబ్బ తింటాయని యూనియన్ తెలిపింది. ఫుడ్ శానిటరీ క్వాలిటీ వర్కర్లు కూడా దేశవ్యాప్తంగా సోమవారం సమ్మెకు దిగినట్లు ప్రకటించారు. దీనివల్ల గోధమపిండి, సోయాబీన్ చమురు ఎగుమతులు ప్రభావితమవుతాయి. ప్రభుత్వం కొత్తగా ప్రకటించిన ఆర్థిక నిబంధనలతో ప్రతి ఒక్క కార్మికుని వార్షిక స్థూల వేతనం ఏకంగా 2వేల అమెరికన్ డాలర్ల మేరకు ప్రభావితం కానుంది. దీంతో ఈ నిబంధనలపై కార్మిక లోకం నుండి తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది.

# ధోని భార్య సాక్షి పెట్టిన పోస్ట్ వైరల్ ..?



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
చెన్నై చెపక్ వేదికగా హైదరాబాద్ సన్ రైజర్స్ వర్సెస్ చెన్నై సూపర్ కింగ్స్ టీమ్ లా మధ్య జరిగిన మ్యాచ్ లో చెన్నై టీమ్ 78 పరుగుల తేడాతో భారీ విజయాన్ని సాధించింది. ఇక మొదట బ్యాటింగ్ చేసిన చెన్నై టీం 212 పరుగులు చేయగా, హైదరాబాద్ టీమ్ మాత్రం 38 పరుగులకే ఆల్ అవుట్ అయింది. ఇక చెన్నై బౌలర్ అయిన తుషార్ దేశ్ పాండే 4 వికెట్లు తీసి హైదరాబాద్ టీమ్ ను కోలుకోలేని దెబ్బ కొట్టాడు. ఇక ఆయన దాటికి హైదరాబాద్ లోని స్టార్ ప్లేయర్లందరూ పెవిలియన్ బాట పట్టడంతో చెన్నై ఈజీగా ఈ మ్యాచ్ ను తన ఖాతాలో వేసుకోగలిగింది. ఇక ఈ మ్యాచ్ తో చెన్నై ఐదు మ్యాచ్ ల్లో గెలిచి నెంబర్ త్రీ పొజిషన్ లో కొనసాగుతుంది. ఇక ఇలాంటి సందర్భంలో మహేంద్ర సింగ్ ధోని భార్య అయిన సాక్షి తన ఇన్ స్టా లో పెట్టిన స్టోరీ ఒకటి సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుంది. ఇక సాక్షి సోషల్ మీడియా లో ఎప్పుడు చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఇక అందులో భాగంగానే తనకు సంబంధించిన విషయాలన్నింటిని సోషల్ మీడియాలో షేర్ చేసుకుంటూ ఉంటుంది. ఇక ఇప్పుడు కూడా ఈ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో " ప్లీజ్ ఈరోజు మ్యాచ్ తొందరగా ముగించండి. బేబీ ఈజ్ ఆన్ ది వే కాబోయే అత్తగా నా రిక్వెస్ట్ " అంటూ సాక్షి ఇన్ స్టా లో ఒక స్టోరీని అయితే పెట్టింది. ఇక దీంతో సాక్షి అత్తవుతుంటే, ధోని మామ అవుతున్నాడు అంటూ చాలా మంది అభిమానులు సోషల్ మీడియా వేదికగా విపరీతమైన కామెంట్లు చేస్తున్నారు. ఇక ఇదిలా ఉంటే సాక్షి మాటలకు గౌరవం ఇచ్చిన ధోని చాలా తొందరగా ఈ మ్యాచ్ ను ముగించే ప్రయత్నం కూడా చేశాడు అంటూ మరి కొంతమంది వాళ్ళ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.

# గంభీర్ కీలక వ్యాఖ్యలు?



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
17 ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు మరోసారి అభిమానులు అందరిని నిరాశపరిచేందుకు సిద్ధమైంది. 17వ సీజన్లో అయినా టైటిల్ గెలుస్తుందని అభిమానులు నమ్మకం పెట్టుకోగా..ఎప్పటి లాగానే మరోసారి నిరాశపరచబోతుంది. ఎందుకంటే వరుసగా ఓటములతో సతమతమవుతుంది అని చెప్పాలి. ఇక ఇప్పటికే ఆర్సీబీ జట్టుకు ప్లే ఆఫ్ కు వెళ్లే అవకాశాలు దాదాపుగా కోల్పోయింది అని చెప్పడంలో ఎలాంటి అనుమానం లేదు. ఏదో అద్భుతం జరిగితే తప్ప ఆర్సిబిని ప్లే ఆఫ్ లో చూడలేం. అయితే జట్టులో ఎంతోమంది స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ చెత్త ప్రదర్శనలతో తీవ్రస్థాయిలో విమర్శలు ఎదుర్కొంటుంది. బ్యాటింగ్ విభాగం పరవాలేదు అనిపిస్తున్నప్పటికీ బౌలింగ్ విభాగం మాత్రం తీవ్రంగా నిరాశ పరుస్తూ వస్తుంది అని చెప్పాలి. ఈ క్రమంలోనే ఆ జట్టు ఆట తీరుపై విమర్శలు వస్తున్నాయి. ప్రస్తుతం అత్యధిక ఓటములతో పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో కొనసాగుతుంది బెంగుళూరు జట్టు అయితే ఆ జట్టు గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా అటు విరాట్ కోహ్లీ మాత్రం భారీగా పరుగులు చేస్తూ ఉన్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఈ సీజన్లో టాప్ స్కోరర్ గా కొనసాగుతున్నాడు ఇప్పటికే 500 పరుగులను పూర్తి చేసుకున్నాడు. అయితే ఇలా విరాట్ కోహ్లీ జట్టును గెలిపించేందుకు భారీగా పరుగులు చేస్తున్నప్పటికీ అతని స్ట్రైక్ రేట్ పై విమర్శలు వస్తూ ఉన్నాయి. ఈ క్రమంలోనే ఈ విమర్శలపై కోల్కతా జట్టు మెంటర్గా వ్యవహరిస్తున్న గౌతమ్ గంభీర్ స్పందించాడు. ఒక్కో ప్లేయర్ ఒక్కోల ఆడుతాడు. మాక్స్ వెల్ చేయగలిగింది కోహ్లీ చేయలేరు. కోహ్లీ చేసేది మ్యాక్స్ వెల్ చేయలేడు. ఏ టీంలోనైనా విభిన్నమైన ఆటగాళ్లు ఉండాలి. అందరూ ఎక్స్ క్లోజ్ బ్యాటర్లు ఉంటే స్కోర్ 300 చేయొచ్చు. లేదంటే 30 కే ఆల్ అవుట్ అవ్వచ్చు. జట్టు ఓడినప్పుడే విమర్శలు వస్తాయి. గెలిస్తే ఎవరు ఏం పట్టించుకోరు అంటూ గౌతమ్ గంభీర్ వ్యాఖ్యానించాడు.

# బెంగళూరు నిలబడ్డది..

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
'ఎందుకు తీసుకున్నారతన్ని.. ఏమైనా ఆడుతున్నాడా.. కోట్లకు కోట్లు చెల్లించారు కదా.. ఏమైనా ఉపయోగం ఉందా..' విల్ జాక్స్ ను ఉద్దేశించి మాజీ క్రికెటర్లు చేసిన కామెంట్స్ ఇవి..కానీ, వాటన్నింటికీ ఒకే ఒక్క సెంచరీ తో జాక్స్ సమాధానం చెప్పాడు.పాయింట్లు పట్టికలో చివరి స్థానంలో ఉన్న బెంగళూరు జట్టుకు విజయాన్ని అందించాడు. అది కూడా ప్లే ఆఫ్ కు వెళ్లాలంటే ఏ స్థాయిలో విజయం సాధించాలో.. ఆ స్థాయి గెలుపును బెంగళూరుకు బహుమతిగా ఇచ్చాడు. దీంతో, కన్నడ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. ఆదివారం సాయంత్రం అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ జట్టుతో జరిగిన మ్యాచ్ లో బెంగళూరు 9 వికెట్ల తేడాతో గెలుపును అందుకుంది. బెంగళూరు ఆటగాడు విల్ జాక్స్ 41 బంతుల్లో 100లి రన్స్ కొట్టాడు. అతడికి విరాట్ కోహ్లీ అండగా నిలిచాడు. కోహ్లీ 44 బంతుల్లో 70లి పరుగులు చేశాడు. ఆరు ఓటముల తర్వాత బెంగళూరుకు ఇది రెండవ విజయం. సొంత మైదానం కావ డంతో గుజరాత్ జట్టు చెలరేగి ఆడిం ది.. ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 200 రన్స్ చేసింది. సాయి సుదర్శన్ 49 బంతుల్లో 84లి, షారుక్ ఖాన్ 58 రన్స్ చేసి సత్తా చాటారు. బెంగళూరు బౌలర్లలో స్వప్నిల్, మాక్స్ వెల్, సిరాజ్ తలా ఒక వికెట్ తీశారు. అనంతరం 201 పరుగుల లక్ష్యంతో రంగంలోకి దిగిన బెంగళూరు



16 ఓవర్లలోనే విజయాన్ని అందుకొని.. ఔరా అనిపించింది. లక్ష్యం భారీగా ఉన్నప్పటికీ బెంగళూరు ఆడుతూ పాడుతూ ఛేదించింది. డూ ప్లేసిస్(24) భారీగా పరుగులు సాధించే క్రమంలో అవుట్ అయ్యాడు..జాక్స్, విరాట్ కోహ్లీ బెంగళూరు ఇన్నింగ్స్ చక్కదిద్దే భారాన్ని భుజానికెత్తుకున్నారు. ముఖ్యంగా గుజరాత్ స్పిన్ బౌలర్ల బౌలింగ్‌లో కోహ్లీ సిక్స్ లు కొట్టి సత్తా చూపించాడు. ఫలితంగా బెంగళూరు పవర్ ప్లే లో 63 పరుగులు సాధించింది. జాక్స్ కుదురుకునేందుకు సమయం తీసుకున్నప్పటికీ.. ఆ తర్వాత ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. ఇదే క్రమంలో కోహ్లీ అర్ధ శతకం సాధించాడు. అప్పటికి విరామ సమయానికి బెంగళూరు విజయ సమీకరణం 42 బంతుల్లో 67 పరుగులకు చేరుకుంది. అప్పటికి జాక్స్ 37 పరుగులు మాత్రమే చేశాడు. ఆ తర్వాత తన బ్యాట్ తో పరాక్రమం చూపించాడు. సిక్సర్ల మీద సిక్సర్లు కొట్టి గుజరాత్ బౌలర్లను వణికించాడు. 30 బాల్స్ లో హాఫ్ సెంచరీ చేసిన అతడు.. 41 బంతుల్లో సెంచరీ కొట్టాడు. బెంగళూరు గెలుపు కోసం ఒక పరుగు అవసరం కాగా, సిక్స్ కొట్టి మూడు అంకెల స్కోర్ సాధించాడు.

# ఢిల్లీ క్యాపిటల్స్‌కి షాక్..

**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
ప్రస్తుతం టీమిండియాలో స్టార్ ప్లేయర్గా కొనసాగుతున్న రిషబ్ పంత్ రోడ్డు ప్రమా దం బారినపడి దాదాపు రెండేళ్ల పాటు ప్రొఫెషనల్ క్రికెట్ కి దూరమైపోయాడు అన్న విషయం తెలిసిందే.అయితే భారీ విరామం తర్వాత ఇటీవల లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్గా బాధ్యతలు చేపట్టి మళ్లీ టీం ని ముందుకు నడిపిస్తు న్నాడు. అయితే మొదట్లో తడబాటుకు గురైనప్పటికీ.. ఆ జట్టు ఇప్పుడు ప్రస్తుతం అద్భుతంగా రాణిస్తుంది. మరి ముఖ్యంగా కెప్టెన్ రిషబ్ పంత్ అయితే వ్యక్తిగత ప్రదర్శ నలతో అదరగొట్టేస్తున్నారు అని చెప్పాలి. ప్రతి మ్యాచ్ లోను భారీ స్కోర్ చేస్తున్నారు. అయితే ఇలా కెప్టెన్ గా ఆటగాడిగా పంత్ పరవాలేదు అనిపిస్తున్నప్పటికీ అతనికి దురదృష్టం మాత్రం వెంటాడుతూనే ఉంది. ఇప్పటికే పలు మ్యాచ్ లలో స్లో ఓవర్ రేట్ నమోదు చేశాడు అన్న కారణంతో ఇక భారీ జరిమానా పడింది అన్న విషయం తెలిసిం దే. అయితే ఇక ఇటీవల ముంబై ఇండి యన్స్ తో జరిగిన మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. మొదటి బ్యాటింగ్ చేసి భారీ స్కోర్ చేసిన ఢిల్లీ.. ఆ తర్వాత లక్ష్యాన్ని కాపాడుకోవడం లో సక్సెస్ అయ్యింది. దీంతో పది పరుగుల తేడాతో విజేయడంకా మోగించింది అని చెప్పాలి. అయితే ఈ మ్యాచ్ లో మరోసారి రిషబ్ పంత్ స్లో ఓవర్ రేట్ నమోదు చేశా డు. దీంతో అతనిపై నిషేధం పడే అవకా శం ఉంది అంటూ వార్తలు వస్తున్నాయి. నేడు కోల్కత్తా తో జరిగే మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్ కూ షాక్ తగిలే అవకాశం



కనిపిస్తుంది స్లో ఓవర్ రేట్ నమోదు చేసిన కారణంగా ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ పంత్ ఇప్పటికే రెండుసార్లు జరిమానా చెల్లించా డు. ఇక ఇటీవల ముంబైలో జరిగిన మ్యాచ్లో కూడా మరోసారి ఇదే తప్పు రిపీట్ అయిం ది. ఈ క్రమంలోనే రూల్స్ ప్రకారం అతనికి 30 లక్షల జరిమానాతో పాటు ఒక మ్యాచ్ ఆడకుండా నిషేధం పడే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఇక కోల్కతాతో జరిగే మ్యాచ్లో రిషబ్ పంత్ ఒక మ్యాచ్ పాటు నిషేధానికి గురి అయ్యే అవకాశం ఉంది అన్నది తెలుస్తుంది. ఏం జరుగుతుందో చూడాలి.

# వరల్డ్ కప్‌కి ఎంపిక చేయకపోతే.. నిజంగానే బాధపడతా



**జై భీమ్ న్యూస్, స్పోర్ట్స్ :**
జూన్ నెలలో ప్రారంభం కాబోయే టి20 వరల్డ్ కప్ కోసం ఇక భారత జట్టులోకి ఎవరు ఎంపిక కాబోతున్నారు.. ప్రస్తుతం ఇండియన్ క్రికెట్లో ఎక్కడ చూసిన కూడా ఇదే విషయం గురించి చర్చ జరుగుతుంది అన్న విషయం తెలిసిందే.అయితే గతకొంతకాలం నుంచి వరల్డ్ కప్ టైటిల్ గెలవడంలో టీమిండియా వెనకబడిపో తుంది అన్న విషయం తెలిసిందే. అత్యుత్తమ ప్రదర్శన చేసినప్పటికీ కీలకమైన మ్యాచ్ లలో మాత్రం ఓడిపోతూ నిరాశ పరుస్తూ ఉంది. ఈ క్రమంలోనే జూన్ నెలలో ప్రారంభం కాబోయే వరల్డ్ కప్ టోర్నిలో ఎలాంటి తప్పిదాలు చేయకుండా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని బీసీసీఐ అనుకుంటుంది. ఈ క్రమంలోనే అత్యుత్తమ జట్టుతో బరిలోకి దిగేందుకు ఇప్పటికే ప్లాన్ సిద్ధం చేసుకుంది అని చెప్పాలి. అయితే ఐపీఎల్లో బాగా రాణించిన ఆటగాళ్లకు టి20 వరల్డ్ కప్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది అని అందరూ మాజీ ఆటగాళ్లు అంచనా వేస్తున్నారు. అయితే వరల్డ్ కప్ జట్టును ప్రకటించేందుకు ఇప్పటికే ఐసీసీ డెడ్ లైన్ కూడా విధించింది అన్న విషయం తెలిసిం దే. దీంతో మరికొన్ని రోజుల్లో బీసీసీఐవరల్డ్ కప్ జట్టును అఫీషియల్ గా ప్రకటించే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలోనే టి20 ప్రపం చ కప్ జట్టు లో ఎవరికి చోటుదక్క పోతుంది అన్నది ఆసక్తిగా మారిపోయింది. ఇదే విషయంపై ఎంతో మంది మాజీ ఆటగాళ్లు ఇప్పటికే స్పందించగా.. ఇక పలువురు టీం ఇండియా ప్లేయర్స్ కూడా ఈ విషయంపై స్పందిస్తూ ఉండడం గమనార్హం. అయితే ఒక ఓపెనర్ గా కెప్టెన్ రోహిత్ రావడం ఖాయం. ఇక అతనికి జోడిగా ఎవరిని ఎంపిక చేస్తారో అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే ప్రస్తుత ఐపీఎల్ లో రాణిస్తున్న యశస్వి జైస్వాల్ ను ఎంపిక చేసే అవకాశం ఉంది అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై మరో ఓపనర్ గిల్ స్పందించాడు. గత ఏడాది ఐపీఎల్లో 900 పరుగులు చేశాను. వన్డే వరల్డ్ కప్ ఆడాను. టీ20వరల్డ్ కప్ లోను ఆడితే మరో కల తీరినట్లే. జట్టులో ఉంటాను అన్న నమ్మకం ఉంది. ఎంపిక అవ్వకపోతే బాధపడతా. కానీ ఏదేమైనా జట్టుకు అండగానే ఉంటా అంటూ గిల్ చెప్పుకొచ్చాడు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## ఐటం పాటకు నో చెప్పిన శ్రీలీల



**జై భీమ్ న్యూస్, సినిమా :**
కోలీవుడ్ టాప్ స్టార్స్‌లో ఒకరైన విజయ్ సినిమాలో అవకాశం అంటే ఏ హీరోయిన్ మాత్రం నో అంటుం ది. కానీ టాలీవుడ్ యువ హీరోయిన్ శ్రీలీల మాత్రం నో చెప్పేసింది. అందుకు కారణం లేకపోలేదు. వివరాల్లోకి వెళితే.. విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'గోట్'. విజయ్ పొలిటికల్ ఎంట్రీ ఇస్తుండడంతో తన కెరీర్‌లో ఇదే చివరి చిత్రం అనే ప్రచారం జరుగుతోంది.దీంతో అంచనాలు ఓ స్థాయిలో ఉన్నాయి. ఇందులో స్పెషల్ సాంగ్ కోసం శ్రీలీలను సంప్రదించారట. అయితే ఈ ఆఫర్‌ను ఆమె సున్నితంగా తిరస్కరించిందట. అజిత్ సినిమా 'గుడ్ బ్యాడ్ అగ్లీ'తో ఆమె కోలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతోంది. అదే టైమ్‌లో ఈ ఆఫర్ వచ్చింది. ఐటం సాంగ్‌తో ఎంట్రీ ఇవ్వడం కంటే హీరోయిన్‌గా కోలీవుడ్‌కు పరిచయం అవడం ఆమె కెరీర్ కు ప్లస్ అవుతుంది. అదీకాక గతంలో పలు ఇంటర్వ్యూస్ లో స్పెషల్ సాంగ్స్ చేయనని చెప్పిందామె. మరి అలాంటి పాటలు చేసే ఆసక్తి లేకనో, లేదా కెరీర్‌లో బెటర్‌మెంట్ కోసమో అనేది శ్రీలీలకే తెలియాలి. అయితే ధమాకా, గుంటూరు కారం లాంటి చిత్రాల్లో ఆమె డ్యాన్సులు చూసి స్పెషల్ సాంగ్‌లో ఆమెను ఊహించుకున్న తమిళ అభిమానులకు మాత్రం ప్రస్తుతానికి నిరాశ తప్పలేదు!

## కల్కి టైటిల్ వెనక అసలు కథ ఏంటో తెలుసా..?



**జై భీమ్ న్యూస్, సినిమా :**
ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898ఏడీ' చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. కొద్దిరోజుల క్రితం విడుదల చేసిన డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. భారతీయ పురాణేతిహాసం మహాభారతం, సైన్స్ అంశాల కలబోతగా ఓ సరికొత్త ప్రపంచాన్ని సృష్టిస్తూ దర్శకుడు నాగ్‌అశ్విన్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వీఎఫ్‌ఎక్స్ సదస్సులో పాల్గొన్న నాగ్‌అశ్విన్ 'కల్కి' సినిమా కథ తాలూకు పలు సందేహాలకు సమాధానాలు ఇచ్చాడు. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన ప్రచార చిత్రాన్ని ఉదహరించిన ఓ జర్నలిస్ట్ 'హాలీవుడ్ 'డ్యూన్' సినిమాతో 'కల్కి'కి ఏమైనా సంబంధం ఉందా?' అని ప్రశ్నించగా, దీనిపై నాగ్‌అశ్విన్ స్పందిస్తూ 'రెండు చిత్రాల పోస్టర్స్‌లో ఇసుక బ్యాక్‌గ్రౌండ్ కనిపిస్తుంది. అందుకే పోలిక తీసుకొస్తున్నారు. నిజానికి రెండూ పూర్తి భిన్నమైన కథలు' అని చెప్పారు. సినిమా టైటిల్ గురించి నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ 'మహాభారతం చివర్లో మొదలై రానున్న 2898 ఏడీలో ముగిసే కథ ఇది. అందుకే ఆ టైటిల్ పెట్టాం. 6000 ఏళ్ల కాలవ్యవధి వరకు నడిచే కథ ఇది' అని వివరించారు. ప్రస్తుతం ఈ సినిమా నిర్మాణానంతర కార్యక్రమాలను జరుపుకుంటున్నది.

## భిన్న కాన్సెప్ట్‌తో గుట్టు చప్పుడు

**జై భీమ్ న్యూస్, సినిమా :**
భిన్న కాన్సెప్ట్‌తో గుట్టు చప్పుడుడాన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై బ్రహ్మాజీ కుమారుడు సంజయ్ రావ్, ఆయేషాఖాన్ జంటగా మణీంద్రన్ దర్శకత్వంలో డాఎం లివింగ్‌స్టన్ నిర్మిస్తున్న రొమాంటిక్ మాస్, యాక్షన్, లవ్ ఎంటర్‌టైనర్ 'గుట్టు చప్పుడు'. శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్న ఈ చిత్ర టీజర్‌ను తాజాగా హీరో సాయి దుర్గా తేజ్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో ప్రసాద్‌ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నటులు బ్రహ్మాజీ టీజర్‌ని రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి నటిస్తున్న 3వ సినిమా ఇది. మంచి నిర్మాత, టెక్నీషియన్స్‌ను కుదిరారు. భారీ బడ్జెట్‌తో తీశారు. దర్శకుడు కూడా తీసిన కంటెంట్‌ను మళ్లీ చెక్ చేసుకుంటూ జాగ్రత్తగా ఈ సినిమా చేశారు. ఈ టీజర్ చూసిన తర్వాత సినిమా ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఏర్పడిరది' అని తెలిపారు. 'డైరెక్టర్ మణీంద్రన్ కథ చెప్పినప్పుడు ఎగ్జైట్‌గా ఫీలయ్యా. ఇదొక ప్రేమ, యాక్షన్, రొమాంటిక్‌తో పాటు మంచి మెసేజ్‌తో కూడిన సినిమా. హీరో సంజరు రెండు రకాల షేడ్స్‌ను అద్భుతంగా చేశారు. టీజర్‌లో మీరు చూసింది కొద్దిగానే. సినిమాలో ఇంకా మంచి స్టఫ్ ఉంది. క్లైమాక్స్ ఫైట్‌ను దాదాపు 75 లక్షల రూపాయలతో జహీరాబాద్ షుగర్ ఫ్యాక్టరీలో తీశాం' అని నిర్మాత లివింగ్‌స్టన్ చెప్పారు. సంగీత దర్శకుడు గౌర హరి మాట్లాడుతూ,' సంగీతానికి మంచి స్కోప్ ఉండేలా దర్శకుడు కథను రాసుకోవడం నాకు బాగా ప్లస్ అయ్యింది' అని అన్నారు.

# మా అమ్మనాన్న వల్లే.. చాలా చాన్స్‌లు పోయాయ్

**జై భీమ్ న్యూస్, సినిమా :**
నేటి రోజుల్లో సోషల్ మీడియా సెలబ్రిటీలకు సామాన్యులకు మధ్య దూరాన్ని పూర్తిగా తగ్గించేసింది. ఒకప్పుడు సినీ సెలబ్రిటీలను చూడాలి అంటే ఎక్కడో షూటింగ్ జరుగుతున్న దగ్గరికి వెళ్లి దూరం నుంచి చూసి ఆనంద పడిపోయేవారు ప్రేక్షకులు.కానీ ఇప్పుడు మాత్రం ఏకంగా తమ అభిమాన నటీనటులతో సోషల్ మీడియా ద్వారా నేరుగా మాట్లాడటం చేస్తూ ఉన్నారు. అంతేకాదు తాము అడగాల్సిన ప్రశ్నలన్నింటినీ కూడా అడిగేస్తున్నారు అని చెప్పాలి. ఎప్పుడు సోషల్ మీడియాలో అభిమానులతో దగ్గరగానే ఉండడానికి ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ఈ క్రమంలోనే తమ ఫోటోలను ఎప్పుడూ ఆన్లైన్లో పోస్ట్ చేయడమే కాదు ఇక తమ పర్సనల్ లైఫ్‌కి సంబంధించిన విషయాలను కూడా అభిమానులతో షేర్ చేసుకోవాలని చూస్తు న్నారు. అయితే కొన్ని కొన్ని సార్లు సినీ సెలబ్రిటీలు చెప్పే విషయాలు ఇంటర్నెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తూ వైరల్‌గా మారిపోతూ ఉంటాయి. అయితే ప్రస్తుతం సౌత్ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా కొనసాగుతున్న మృణాల్ ఠాగూర్ కూడా తన కెరియర్ గురించి ఒక ఇంట్రెస్టింగ్ విషయాన్ని అభిమానులతో పంచుకుంది. సాధారణంగా అయితే ఇండస్ట్రీలోకి రావడా నికి తమ అమ్మానాన్న కారణమని వాళ్ళ సపోర్ట్ కారణంగానే తాను ఈ స్థాయిలో ఉండగలిగాను అంటూ హీరోయిన్లు చెప్పడం చూస్తూ ఉంటాం. కానీ మృణాల్ ఠాగూర్ మాత్రం మా పేరెంట్స్ కారణం గానే ఎన్నో చాన్సులు పోయాయి అంటూ షాకింగ్ విషయం చెప్పింది. ముద్దు సీన్స్ ఉన్న సినిమాలో తాను నటించేందుకు తల్లిదండ్రులు అంగీకరించేవారు కాదు అంటూ మృణాల్ ఠాగూర్ తెలిపింది. ఆ కారణంగా తాను చాలా అవకాశాలను కోల్పోయాను అంటూ వెల్లడించింది. నటిగా అక్కడ సన్నివేశం కథ తాలూకు అవసరాన్ని చూడాల్సి ఉంటుంది. ముద్దు సన్నివేశం ఉందని సినిమాలు వదులుకుం టూ వెళ్తే ఇక సినిమాలు చేయడం కష్టం. ఇదే విషయాన్ని మా పేరెంట్స్ కి అర్థం అయ్యేలా చెప్పాల్సి వచ్చింది అంటూ మృనాల్ తెలిపింది.



# మనసుకు గాయమైతే అలా చేయకండి..

**జై భీమ్ న్యూస్, సినిమా :**
నమ్మినవాళ్లే మోసం చేస్తే ఏడుస్తూ ఉండకూడదని.. మనసుకు తగిలిన గాయాన్ని మనమే నయం చేసుకోవాలని అన్నారు డైరెక్టర్ పూరి జగన్నాథ్. కొన్నాళ్లుగా యూట్యూబ్ వేదికగా పూరి మ్యూజింగ్స్ పేరుతో అనేక అంశాలపై తనదైన ఆలోచనలను, అభిప్రాయాలను అభిమానులతో పంచుకుంటున్న సంగతి తెలిసిందే.పూరి మ్యూజింగ్స్ యూట్యూబ్ ఛానల్లో ఎప్పుడో ఏదోక అంశంపై మాట్లాడుతుంటారు పూరి. తాజాగా ప్రేమలో విఫలమైతే కోలుకోవడం.. నమ్మినవాళ్లే మోసం చేస్తే వీలైనంత త్వరగా కోలుకోవాలంటూ చెప్పుకొచ్చారు. "కొన్నిసార్లు శరీరానికి అనేక దెబ్బలు తగులుతాయి. ఏం జరిగినా వెంటనే మన బాడీ వాటిని తగ్గించేందుకు ప్రయత్నిస్తుంది. కొన్ని దెబ్బలు తగ్గడానికి చాలా రోజులు పడుతుంది. మరికొన్ని నయం కావడానికి వారాలు పట్టొచ్చు. కొన్ని చచ్చిపోతే కొత్తవి పుట్టుకొస్తాయి. అలాగే కొన్నిసార్లు మన గుండెకు దెబ్బలు తగులుతాయి. కన్నతండ్రి చనిపోవచ్చు. కష్టపడిదంతా గంగలో కలిసిపోవచ్చు. నమ్మినవాళ్లు మోసం చేయొచ్చు. వీటిని మనమే నయం చేసుకోవాలి. ఆ శక్తి మన చేతుల్లోనే ఉంది. ఏం జరిగినా.. ఎంత అనర్థం జరిగినా త్వరగా మాములు మనిషిగా మారాలి. మానసికంగా ధృఢంగా ఉండాలి. రోజులతరబడి ఏడుస్తూ ఉండకూడదు. ఎంత ఏడ్చినా ఉపయోగం లేనప్పుడు జరిగిన నష్టం భర్తీ కానప్పుడు ఎందుకు ఏడవాలి. ? వీలైనంత త్వరగా అందులోనుంచి బయటకు వచ్చేయ.. మనల్ని ఎవరూ ఓదార్చకూడదు.. ఎవరో సానుభూతి కోసం ఎప్పుడూ ఎదురుచూడొద్దు. మనకు మనమే ధైర్యం చెప్పుకొవాలి. కష్టం వచ్చినప్పుడు బాగా ఏడవండి.. కానీ ఆ వెంటనే పనిలో బిజీగా మారండి. ప్రేమలో విఫలమైన కొందరు మద్యానికి బానిసలవుతారు. దయచేసి అలా చేయకండి. ఎంత నష్టం వచ్చినా ఆ తర్వాత ఏం చేయాలో ఆలోచించాలి. ఎంతో కష్టం వచ్చినా ఒత్తిడిగా భావించొద్దు.



# పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్



**జై భీమ్ న్యూస్, సినిమా :**
పక్కా ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌అల్లరి నరేష్ నటించిన అవుట్ అండ్ అవుట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మించారు. ఫరియా అబ్దుల్లా హీరోయిన్. మే 3న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు మల్లి మీడియాతో ముచ్చటించారు. "ఆ ఒక్కటీ అడక్కు' ఈ కథకు యాప్ట్ టైటిల్. ఈ టైటిల్ పెట్టాలనే ఆలోచన కూడా నరేష్‌దే. కేవలం టైటిల్ వరకే తీసుకున్నాం. ఈ కథకు, ఆ సినిమాకు సంబంధం లేదు. పెళ్లి చుట్టూ ఎలాంటి ఎమోషన్స్ వుంటాయి?, కొందరు ఆ ఎమోషన్స్‌ని ఎలా క్యాష్ చేసుకుంటారు? ఇలాంటి అంశాలని చాలా వినోదాత్మకంగా చూపిస్తూనే ఎమోషనల్ కనెక్ట్ అయ్యేలా ప్రెజెంట్ చేశాం. ఇందులో ఉండే కంటెంట్‌కి అందరూ కనెక్ట్ అయ్యేలా వుంటుంది. ఇది అందరినీ అలరించే మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్. హీరోని పెళ్లి గురించి అందరూ అడుగుతున్నప్పుడు ఆయన సమాధానంగా చెప్పే మాట 'ఆ ఒక్కటీ అడక్కు'. నిజానికి పెళ్లి గురించి అందరూ చాలా తేలిగ్గా అడిగేస్తారు కానీ.. తీసుకున్నవారు దాన్ని చాలా పెయిన్ ఫీల్ అవుతారు. ఆ కుటుంబంలో కూడా అదో బాధలా ఉంటుంది. ఇందులో ఆ ఎమోషన్‌ని వినోదాత్మకంగా చూపించే ప్రయత్నం చేశాం. ఇందులోని కామెడీ, ఎమోషన్ ఆడియన్స్‌ని హత్తుకునేలా ఉంటాయి. ఇందులో ప్రత్యేకంగా సందేశంలా ఉండదు. కానీ.. పెళ్లి ఎప్పుడు? అని అడగడం కన్నా మీ దగ్గర ఏదైనా మంచి సంబంధం ఉంటే చూసి పెట్టండనే ఆలోచనని రేకెత్తించేలా ఈ సినిమా ఉంటుంది. అలాగే పెళ్లి సంబంధాల విషయంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో కూడా చూపించే సినిమా కూడా ఇది. నరేష్ ఫస్ట్ హాఫ్ విని 'ఈ కథ మనం చేసేద్దాం' అన్నారు. ఆయన క్యారెక్టరైజేషన్, పెర్ఫార్మెన్స్ ప్రేక్షకులని అద్భుతంగా అలరిస్తాయి. ఫారియా పాత్ర ఇందులో చాలా కీలకంగా వుంటుంది. కథ ఆమె పాత్ర ద్వారానే మలుపు తిరుగుతుంది. ఫరియాలో మంచి కామెడీ టైమింగ్ వుంది. ఇందులో తన పాత్రని చాలా అద్భుతంగా చేసింది' అని చెప్పారు.


# ఆ సినిమా చూశాక వ్యాక్సింగ్ మానేశా

**జై భీమ్ న్యూస్, సినిమా :**
టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలో వరుస అవకాశాలు అందుకుంటున్న ప్రముఖ హీరోయిన్లలో తమన్నా ఒకరు. ఎన్నో విభిన్న పాత్రలతో ప్రేక్షకులను అలరించిన ఆమె 'బాక్'తో థ్రిల్ పంచేందుకు సిద్ధమయ్యారు. ఈ హారర్ కామెడీ మూవీ మే 3న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో వరుస ఇంటర్వ్యూలతో బిజీగా ఉన్నారామె. ఆ సినిమా సంగతులతోపాటు ఇతర విషయాలు పంచుకుంటున్నారు. హాలీవుడ్ ఫిల్మ్‌ని చూశాక వ్యాక్సింగ్ (చర్మంపై రోమాలు తొలగించడం) చేయించుకోవడం మానేశానని తెలిపారు. "హౌజ్ ఆఫ్ వ్యాక్స్'లో వ్యాక్స్‌తో పలు రకాలుగా చంపేస్తుంటారు. ఆ సినిమా చూశాక నేను వ్యాక్సింగ్ మానేశా"

అని అన్నారు. 'అరణ్మనై' సిరీస్‌లో రూపొందిన 4వ చిత్రం 'బాక్'. కోలీవుడ్ దర్శకుడు సుందర్ సి. నటిస్తూ స్వయంగా తెరకెక్కించారు. మరో హీరోయిన్ రాశీఖన్నా కీలక పాత్ర పోషించారు. ఇంతకుముందు తమన్నా- రాశీఖన్నా కలిసి 'బెంగాల్ టైగర్' (రవితేజ హీరో)లో నటించిన సంగతి తెలిసిందే. ఇదే విషయాన్ని 'బాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో గుర్తుచేసుకుంటూ రాశీపై ప్రశంసలు కురిపించారు తమన్నా. రాశీ నిజాయతీగా పని చేస్తారని, ఆమెలాంటి వ్యక్తిని ఇండస్ట్రీలో తాను చూడలేదని పేర్కొన్నారు. తెలుగులో 'ఓదెల 2'లో, హిందీలో 'వేదా' చిత్రాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు తమన్నా.



## తిన్న వెంటనే నీరు తాగుతున్నారా?



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

రోజు కొన్ని అలవాట్లు ఉంటాయి. వాటి వల్ల ఆరోగ్యానికి కొన్ని సార్లు మేలు చేస్తే మరికొన్ని సార్లు చెడు జరుగుతుంది. మీరు చేసే చిన్న చిన్న తప్పులే మీ ఆరోగ్యాన్ని ఇబ్బంది పెడుతాయి. శాశ్వతంగా మీకు ఇబ్బంది కూడా జరుగుతుంది. అయితే ఇప్పుడు మనం చెప్పుకోబోయే అలవాటు మీలో చాలా మందికి ఉండవచ్చు. అదేంటి అనుకుంటున్నారా? అన్నం తిన్న తర్వాత మీరు నీరు తాగుతారా? ఇది ఎవరైనా చేస్తారు కదా అనుకుంటున్నారా? అయితే ఒకసారి ఇది చదివేసేయండి.ఏది తిన్నా కొందరు వెంటనే నీరు తాగుతుంటారు. స్వీట్లు తిన్నా, టీ, కాఫీలు తాగినా సరే వెంటనే నీరు తాగుతుంటారు. తినే కంటే ముందు, తిన్న తర్వాత నీరు తాగడం చాలా మందికి అలవాటు. అంతేకాదు కొందరు అన్నం తిన్న తర్వాత వెంటనే నీరు తాగుతుంటారు. కొందరు అన్నం తింటూ కూడా మధ్య మధ్యలో నీరును తాగుతుంటారు. కానీ ఇలా చేయడం చాలా ప్రమాదకరమైన అలవాటు అంటారు నిపుణులు. అన్నం తిన్న తర్వాత వెంటనే నీటిని సేవించ వద్దట. ఇలా చేయడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయట. అన్నం తిన్న తర్వాత వెంటనే నీరును తాగకుండా 20 నుంచి 30 నిమిషాల తర్వాత నీటిని తాగాలట. అన్నం తిన్న తర్వాత తట్టుకున్నట్లు లేదా కచ్చితంగా తాగాలి అనిపిస్తే ఒక స్విప్ తాగి వదిలేయండి. కానీ కొందరు ఇక లైఫ్‌లో వాటర్ దొరకవేమో అన్నట్టుగా ఒక రెండు గ్లాసులు తాగుతుంటారు. కానీ ఇలా చేయకుండా కాస్త వాటర్ మాత్రమే తీసుకోండి అంటూ సలహా ఇస్తున్నారు నిపుణులు. ఇక తిన్న వెంటనే నడస్తుంటారు కొందరు. నడకను కూడా పరుగులా చేస్తుంటారు. ఇలా కూడా చేయవద్దట. తిన్న తర్వాత నడవకుండా వజ్రాసనంలో కూర్చోవడం వల్ల చాలా లాభాలు ఉంటాయట. అయితే తిన్న ఆహారం జీర్ణం అవడం చాలా ముఖ్యం. కానీ తెలిసి తెలియక చేసే తప్పుల వల్ల ఆహారం జీర్ణం అవదు. అందులోని ఒక మిస్టేక్ తిన్న వెంటనే నీటిని తాగడం అంటారు నిపుణులు. మరి తెలుసుకున్నారు కదా ఇప్పటి నుంచి తిన్న తర్వాత వెంటనే ఎక్కువ నీటిని తీసుకోకండి. అర్జెంట్ అనిపిస్తే ఒక స్విప్ వేయండి.

## ఎండతో ఈ క్యాన్సర్..




**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం :**

ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఎండలకు భయపడుతున్నారు. ఉదయం 8 నుంచి ఎండలు మొదలు అవుతున్నాయి. 9 తర్వాత ఇంట్లో నుంచి బయటకు వెళ్లాలంటే వామ్మో అనాల్సిందే. అంతేకాదు ఇప్పుడు సన్ బర్న్ సమస్య కూడా పెరిగిపోయింది. దీన్ని తేలిగ్గా తీసుకోవద్దు అంటున్నారు నిపుణులు. సన్ బర్న్ వల్ల క్యాన్సర్ వచ్చే ముప్పు కూడా ఉందట. ఎవరైనా ఎక్కువ సేపు ఎండలో ఉంటే సూర్యుని కిరణాల రేడియేషన్ వల్ల చర్మ కణజాలం లోని డీఎన్ ఏ కు హాని కలుగుతుంది అంటున్నారు నిపుణులు. దీని వల్ల మ్యుటేషన్ అవుతుందట. ఆ తర్వాత క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందట. అందుకే ఎండలో పనిచేసే వారు జాగ్రత్తగా ఉండాలి. ఎండలో ఎక్కువ సేపు ఉంటే మెలనోమా అనే క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందట. ఇది చాలా ప్రమాదకరమైనది అంటున్నారు నిపుణులు. దీనికి సర్జరీ మాత్రమే చికిత్స. ఆ తర్వాత కీమోథెరపీ, రేడియోథెరపీ వంటివి మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బేసల్ సెల్ కార్సినోమా క్యాన్సర్.. సూర్య కిరణాల వల్ల వచ్చే చర్మ క్యాన్సర్ లలో ఈ క్యాన్సర్ కూడా ప్రధానమైనది. ముఖం, ముక్కు, పెదవి, చేతులు, భుజాలు వంటి ప్రదేశాల్లో ఈ క్యాన్సర్ వస్తుంది. దీనికి చికిత్స అందుబాటులో ఉంది. ఇక సర్జరీ, రేడియో థెరపీ ద్వారా చికిత్స చేస్తారు.స్క్వామస్ సెల్ కార్సినోమా క్యాన్సర్.. ఎండలో ఎక్కువ సేపు ఉండేవారికి ఈ రకమైన క్యాన్సర్ వస్తుంది. ఎండకు గురయ్యే భాగాల్లో ఈ క్యాన్సర్ ముప్పు వస్తుందట. అంటే చెవులు, మెడ, చేతులు, ముఖం వంటి భాగాలకు ఈ క్యాన్సర్ వస్తుంది. దీనికి కూడా సర్జరీ ద్వారా చికిత్స చేస్తారు. ఈ రకరకాలైన క్యాన్సర్ లు కేవలం ఎండవల్ల మాత్రమే వస్తాయి కాబట్టి ఎండకు వెళ్లకుండా ఉండటం ఉత్తమం కదా. సో ఎండకు కాస్త దూరంగా ఉండండి. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

# చెవి నొప్పికి ఇంట్లోనే పరిష్కారం..

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

చెవి నొప్పి, పన్ను నొప్పి వస్తే భరించడం కష్టమే. ఇక చెవి నొప్పి అయితే మరింత బాధ పెడుతుంది. కొన్ని సార్లు ఈ నొప్పి ఇలా వచ్చి అలా వెళ్లిపోతుంది.కానీ కొన్ని సార్లు మాత్రం రింగింగ్ అనే శబ్దం చేస్తూ ఇబ్బంది పెడుతుంటుంది. ఇలా మీకు వినిపిస్తే మీ చెవి ఇన్ఫెక్షన్‌కు గురి అయినట్టే. అంతేకాదు మీ చెవిలో బ్యాక్టీరియా చేరినట్టే అని అర్థం చేసుకోండి. దీని వల్లనే ఇన్ఫెక్షన్ వస్తుంది. ఈ చెవి ఇన్ఫెక్షన్ ను ముందుగానే తెలుసుకొని ఇంట్లోనే కొన్ని చిట్కాలు పాటిస్తే సరిపోతుందట. ఇంతకీ అవేంటి అంటే..చేతులను శుభ్రంగా ఉంచుకోవాలి. వీటి ద్వారా బ్యాక్టీరియా, వైరస్‌లు ఎక్కువగా వ్యాపిస్తాయి. ముక్కు, నోటిని తాకాలి అనుకుంటే ముందుగా చేతులను కచ్చితంగా సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు నోరు ముక్కును కూడా టిష్యూ తో అడ్డం పెట్టుకోవాలి. సమయానికి టిష్యూ దగ్గర లేకపోతే చేతులు అడ్డం పెట్టి చేతులు శుభ్రంగా కడుక్కోండి. ధూమపానం వల్ల చెవి నొప్పి వస్తుందట. దీని వల్ల యూ స్టేషియన్ ట్యూబ్‌లను చికాకు పెడతాయి. దీని వల్ల చెవి ఇన్ఫెక్షన్‌కు గురి అవుతుంది. పిల్లలకు న్యూమోకాకల్ టీకాలను వేయించాలి. దీని వల్ల చెవి నొప్పి రాదట. ఉన్నా కూడా తగ్గుతుంది. అంతేకా



దు ఇన్ఫెక్షన్ తగ్గిస్తుంది ఈ టీకా. చిన్న పిల్లలకు బ్రెస్ట్ ఫీడింగ్ ఇవ్వడం వల్ల కూడా చెవి సమస్యలు తొలిగిపోతాయట. ఇందులో వ్యాధి నిరోధక శక్తి ఉంటుంది. దీని వల్ల చెవి ఇన్ఫెక్షన్ దూరం అవడమే కాదు ఇతర అనారోగ్య సమస్యలు కూడా దరి చేరవు. చెవులను ఎప్పుడు కూడా వెచ్చగా ఉంచుకోవాలి అంటారు నిపుణులు. చెవులను వెచ్చగా ఉంచడం వల్ల ఇన్ఫెక్షన్ లు రావు. వైరస్, బ్యాక్టీరియాలు చల్లని వాతావరణంలో బాగా వృద్ధి చెందుతాయి. అందుకే వెచ్చదనం బెటర్. ఇక ఇయర్ డ్రాప్స్ ఇన్ఫెక్షన్లను దూరం చేస్తాయి. ఐబుప్రోఫెన్ లేదా ఎసిటమినోఫెన్ వంటి మందుల వల్ల పరిష్కారం ఉంటుంది కాబట్టి ఉపయోగించండి. కానీ ఒకసారి వైద్యులను సంప్రదించడం మంచిది అని గుర్తు పెట్టుకోండి.

# గుమ్మడి గింజల ప్రయోజనాలు



**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ప్రస్తుతం తృణధాన్యాలను ఎక్కువగా తీసుకుంటున్నారు చాలామంది. పొద్దున మొలకల నుంచి రాత్రి స్నాక్స్ అంటూ ఏదో ఒకరకంగా వీటిని తీసుకుంటారు. డైట్ లో భాగం చేసుకుంటున్నారు వీటిని. వీటి వల్ల ఆరోగ్యం కూడా బాగుంటుంది. అయితే ఇలాంటి తృణధాన్యాలలో గుమ్మడి గింజలకు కూడా చాలా ప్రాధాన్యత ఉంది. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, కొవ్వులు, మెగ్నీషియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉంటాయి. ఒకసారి ఈ సూపర్ ఫుడ్ గురించి మరింత వివరంగా తెలుసుకుందాం. బరువు నియంత్రణ.. గుమ్మడి గింజలలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. అంతేకాదు ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది కాబట్టి మీ బరువు నియంత్రణలో ఉంటుంది. బరువు పెరగడాన్ని నియంత్రించడంలో ఇవి ఉపయోగపడుతాయి. భోజనం తర్వాత ఈ గుమ్మడి గింజలను తింటే కడుపు నిండుగా మారి అతిగా ఆహారం తినరు.మెండుగా మెగ్నీషియం.. ఇందులో మెగ్నీషియం మెండుగా ఉంటుంది. కండరాలు, నరాల పనితీరులో మెగ్నీషియం మంచి పాత్ర పోషిస్తుంది. కండరాల సంకోచాలను, న్యూరోట్రాన్స్మిటర్ కార్యకలాపాలను నియంత్రించడంలో సహాయం చేస్తుంది. నాడి వ్యవస్థ కూడా ఆరోగ్యంగా ఉంటుంది. నొప్పులు, కండరాల తిమ్మిర్లు వంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు. ఆరోగ్యకరమైన కొవ్వులు.. గుమ్మడి గింజల్లో ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తాయి. వీటి కొవ్వులో ఎక్కువగా మోనో అన్ శాచురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయం చేస్తాయి. ఇంకా గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.సంతానోత్పత్తి.. పురుషులలో సంతానోత్పత్తిని పెంచుతాయి ఈ గుమ్మడి గింజలు. క్రమం తప్పకుండా వీటిని తింటే పురుషులకు మేలు జరుగుతుంది.

# పిల్లలకు ఎలాంటి ఆహారం ఇస్తున్నారు?

**జై భీమ్ న్యూస్, ఆరోగ్యం:**

ప్రస్తుతం మలబద్ధకం సమస్య చాలా మందిని వేధిస్తోంది. ఈ సమస్య చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు కూడా సామాన్యంగా వస్తుంటుంది. అయితే ఆహార పదార్థాలు, ఆహార అలవాట్లే దీనికి కారణం అంటారు నిపుణులు.తిన్న ఆహారం సరిగా జీర్ణం అవదు. దీని వల్ల కూడా మలబద్ధకం సమస్య వస్తుందట. అయితే చిన్న పిల్లలకు కూడా ఈ సమస్య వస్తుంది. మరి మీ పిల్లలను ఈ సమస్య వేధించవద్దు అంటే ఏం చేయాలో ఓ సారి చూసేద్దాం. చాలా మంది పిల్లలకు ఎప్పుడు కూడా పప్పు అన్నం పెడుతుంటారు. ప్రతి రోజు ప్రతి పూట కూడా పప్పు అన్నమే తినిపిస్తుంటారు. కొందరు పప్పు అన్నంతో పాటు పెరుగు అన్నం ఆడ్ చేస్తారు. చాలా మంది పిల్లలను మీరు అడిగితే కూడా ఇదే మాట చెబుతారు. పప్పు అన్నమో లేదా పెరుగు అన్నమో తిన్నామని సమాధానం ఇస్తుంటారు. మరి కేవలం ఈ పప్పు, పెరుగుల వల్ల పిల్లల పెరుగుదలకు కావాల్సిన



విటమిన్లు, ప్రోటీన్లు, మినరల్స్ అందుతాయా అనే విషయాలను ఆలోచించరు. పప్పు పిల్లలకు బలం. కానీ పప్పు, పెరుగు జీర్ణం అవడానికి ఎలాంటి పదార్థాలను వారికి అందిస్తున్నాము అనేది కూడా దృష్టిలో పెట్టుకోవాలి. అయితే పిల్లలకు పీచు పదార్థాలను అలవాటు చేయాలి. ప్రతి రోజు వారికి ఇచ్చే భోజనంతో పాటు ఫైబర్ ఉండేలా చూసుకోవాలి. నమిలి తినడం వల్ల చాలా లాభాలు ఉంటాయి. కొందరు పిల్లలు వీటిని ఇష్టపడరు. పప్పులో ఆకుకూరలు వేయాలి. ఇక పిల్లలకు తోటకూర చాలా మంచిది. అందుకే పప్పులో ఆకుకూరలు వేయండి. తోటకూర వారి డైట్ లో భాగం చేయండి. పాలకూరను కూడా ఎక్కువగా పెడుతుంటారు. ఈ పాలకూర కంటే కూడా తోటకూర వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయట. మరి మీ పిల్లలు ఆరోగ్యం మీ చేతుల్లో ఉంది కాబట్టి జర జాగ్రత్త. ఇప్పటి నుంచే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటం వల్ల వయసు పెరుగుతున్న కొద్ది వారికి ఎలాంటి సమస్యలు రావు అని గుర్తు పెట్టుకోండి.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM